

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 264 | ది. 28-12-2025 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 264 | Date : 28-12-2025 | Sunday | Pages : 8 | Rs.1/- |


## అయోధ్యకు సీఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిసెంబర్ 28వ తేదీ (ఆదివారం) అయోధ్య పర్యటనకు వెళ్లనున్నారు. ఆయన ఉదయం 9 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి 11 గంటలకు అయోధ్య చేరుకుంటారు. అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి ఆలయ సముదాయంలో కొలువైన శ్రీరాముడిని దర్శించుకోనున్నారు. ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు ముఖ్యమంత్రి శ్రీరామ ఆలయంలో ఉంటారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు అయోధ్య నుంచి బయలుదేరి నేరుగా విజయవాడకు చేరుకుంటారు.

# నాడు రాజకీయ తరగతులు... నేడు విద్యా బుద్ధులు...

- గండిపేట గుర్తులు... అలనాటి స్మృతులు
- విలువలతో కూడిన విద్యను అభ్యసించండి
- కార్యకర్తల పిల్లలకు చదువు చెప్పేందుకు విద్యా సంస్థలు స్థాపించాం
- దేశం మెచ్చే విద్యా సంస్థగా ఎన్టీఆర్ విద్యా సంస్థలు వెలుగొందాలి
- ఎన్టీఆర్ పట్టుదలే నారా భువనేశ్వరికి వచ్చింది
- ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు






**హైదరాబాద్, డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** గండిపేట ప్రాంగణానికి రాగానే పాత స్మృతులు... అలనాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్ లోని గండిపేటలో శనివారం ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పాల్గొన్నారు. కాలినడకన తిరుగుతూ ఎన్టీఆర్ స్కూల్ ప్రాంగణాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్ సంస్థకు చెందిన విద్యార్థులు గార్డ్ ఆఫ్ ఆనర్ సమర్పించారు. అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను సీఎం చంద్రబాబు దంపతులు ఆసక్తిగా తిలకించారు. జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."గండిపేటకు వస్తే పాత విషయాలు గుర్తుకు వస్తాయి. గండిపేట తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంగా ఉండేది. ఒకప్పుడు రాజకీయ నాయకులకు శిక్షణ ఇచ్చే కేంద్రంగా గండిపేట ఉండేది.. ఇప్పుడు విద్యార్థులకు శిక్షణ ఇస్తోంది. గండిపేటలో భావితరాల కోసం నాయకత్వాన్ని తయారు చేశాం. ఇప్పుడు విద్యార్థులు చదువుకుంటున్న తరగతుల్లోనే నాడు నాయకత్వ శిక్షణ శిబిరాలు నిర్వహించాం. ఫ్యాక్షన్ గొడవలు, రోడ్డు ప్రమాదాల్లో చనిపోయినవారి కుటుంబాల్లోని పిల్లలకు పెద్ద దిక్కుగా ఉండేలా ఎన్టీఆర్ విద్యా సంస్థలు ప్రారంభించాం. చిన్న మొక్కగా ప్రారంభించిన విద్యా సంస్థలను పెద్ద వృక్షంగా మార్చారు. ఎన్టీఆర్ ట్రస్టు, విద్యా సంస్థలను నారా భువనేశ్వరి సమర్థవంతంగా నడిపిస్తున్నారు. ఎన్టీఆర్ విద్యా సంస్థల్లో చదువుకున్న వారు గ్రూప్-1 పరీక్షల్లో నలుగురు పాస్ అయ్యారు, ముగ్గురు జూనియర్ సివిల్ జడ్జీలుగా ఎంపికయ్యారు. ఎన్టీఆర్ విద్యా సంస్థల్లో విద్యనభ్యసించిన వారికి దేశంలోని వివిధ ప్రముఖ విద్యా సంస్థల్లో 29 మందికి సీట్లు వచ్చాయి. 131 మంది విద్యార్థులతో విద్యా సంస్థను ప్రారంభించాం... ఇప్పుడు 1641 మంది చదువుతున్నారు. సంస్థ ఈ స్థాయికి ఎదగడానికి నారా భువనేశ్వరినే కారణం."అని ముఖ్యమంత్రి అన్నారు.




**చదువు ముఖ్యం... విలువలు మరింత ముఖ్యం..** SSC 11 బ్యాచులు, CBSE 8 బ్యాచులు, ఇంటర్ 9 బ్యాచులు, డిగ్రీ 7 బ్యాచులు ఎన్టీఆర్ విద్యా సంస్థల నుంచి బయటకు వచ్చాయి. నల్సార్, ఎన్.ఎల్.యూ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో సీట్లు సాధించారు. సమాజంలో సమానత్వం కోసం పరితపించే వ్యక్తి ఎన్టీఆర్. ట్రస్ట్ పెట్టి పిల్లలకు చదువు చెప్పించే ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశమే. మన సంస్కృతి-సంప్రదాయాలను మరిచిపోవద్దు. ఆధునాతన విధానాల్ని అందిపుచ్చుకోవాలి... విలువలను కాపాడుకోవాలి. విద్యార్థులందరూ లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. ఆ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి... టెక్నలాజీని అందిపుచ్చుకోవాలి. ఆన్ లైన్, ఆఫ్ లైన్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. ఎడిషనల్ కోర్సులు చేయండి. నిరంతరం నేర్చుకునే అంశంపై ఫోకస్ పెట్టండి. విద్యతో పేదరికాన్ని జయించవచ్చు... అప్పుడు సంపద తనంతట వస్తుంది. ప్రాణత్యాగాలు చేసిన కార్యకర్తల కుటుంబాల పిల్లలకు ఈ విద్యా సంస్థల ద్వారా విద్యను అందిస్తున్నాం. దేశం మెచ్చే విధంగా విద్యా సంస్థలను రన్ చేయాలి. విద్యార్థులు చక్కగా చదువుకుని సమాజంలో గుర్తింపు దక్కించుకోవాలి... ఎన్టీఆర్ విద్యా సంస్థలకు విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్లు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఇప్పటి వరకు 10 లక్షల మందికి రక్తదానం చేశారు. 273 మంది తలసేమియా బాధిత చిన్నారులకు ఉచితంగా రక్త మార్పిడి చేశారు. సంజీవని క్లినిక్ ల ద్వారా 22 లక్షల మందికి ఆరోగ్య సేవలు అందించారు. ప్రకృతి విపత్తుల్లో బాధితులను ట్రస్ట్ ద్వారా ఆదుకుంటున్నారు. ట్రస్ట్ ద్వారా రక్షిత తాగునీటిని అందిస్తున్నారు."అని సీఎం అన్నారు.

**నేను టెక్నాలజీ గురించి చెబుతోంటే... భువనేశ్వరి టెక్నాలజీని వాడుతున్నారు..** "నన్ను చాలా మంది ఐఏఎస్ చేయమన్నారు. కానీ రాజకీయాల్లోకి రావాలని డిసైడ్ అయ్యాను. యూనివర్శిటీ నుంచే ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచాను. రెండేళ్లల్లో మంత్రిని అయ్యాను. ఆ తర్వాత సీఎం.. ఇప్పుడు నాలుగో సారి సీఎంగా విధులు నిర్వహిస్తున్నాను. నేను రాజకీయాల్లో బిజీగా అయ్యాక... హెరిటేజ్ బాధ్యతలు చూడమని నారా భువనేశ్వరిని కోరాను.

# ప్రజాభిప్రాయానికే పెద్దపీట

- జిల్లాల పునర్విభజనలో కొద్దిపాటి మార్పుచేర్పులు
- 927 అభ్యంతరాలు, సూచనలపై సుదీర్ఘ చర్చ
- నెల్లూరు జిల్లాకే గూడూరు...
- నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్
- మార్కాపురం జిల్లాకు దొనకొండ, కురిచేడు మండలాలు
- జిల్లాల పునర్విభజనపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- ఈ నెల 31న తుది నోటిఫికేషన్ జారీ



**అమరావతి, డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** జిల్లాల పునర్విభజనపై స్వల్ప మార్పుచేర్పులతో ముందుకువెళ్లాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజన ప్రాథమిక నోటిఫికేషన్‌పై వ్యక్తమైన సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని తుది నోటిఫికేషన్ జారీ చేయాలని సూచించారు. గత నెల 27న జిల్లాల పునర్విభజనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. కొత్తగా 3 జిల్లాలు, 5 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుతో సహా వివిధ మార్పులపై నోటిఫికేషన్ విడుదల కాగా... దీనిపై నెల రోజుల పాటు ప్రభుత్వం అభ్యంతరాలను స్వీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 927 అభ్యంతరాలు, సూచనలు రాగా... వాటిపై క్యాంపు కార్యాలయంలో శనివారం మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

**నెల్లూరు జిల్లాలోకే తిరిగి 5 మండలాలు..** గూడూరు ప్రజల అభిప్రాయం మేరకు గూడూరు నియోజకవర్గంలోని 5 మండలాలను తిరిగి నెల్లూరు జిల్లాలోనే కలపాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. అలాగే రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలో, రాయచోటిని మదనపల్లి జిల్లాలో, రాజంపేట, సిద్ధవటం, ఒంటిమిట్టను కడప జిల్లాలో విలీనం చేయాలన్న అంశంపైనా చర్చ జరిగింది. అయితే దీనిపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. విస్తీర్ణపరంగా పెద్దదైన ఆదోనిని రెండు మండలాలుగా విభజించాలనే అభిప్రాయానికి వచ్చారు. మరోవైపు, అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్ డివిజన్ ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. మునగపాకను అనకాపల్లి డివిజన్‌లోనూ, అచ్యుతాపురంను అడ్డరోడ్డు జంక్షన్ డివిజన్‌లో చేర్చాలని సమావేశంలో నిర్ణయించారు. రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటుకానున్న పోలవరం జిల్లాలో ఎటువంటి మార్పు చేయలేదు...ప్రాథమిక నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్టుగా యధావిధిగా కొనసాగించాలని సీఎం సూచించారు.

**ప్రాథమిక నోటిఫికేషన్ మేరకు ఈ ప్రాంతాలు యధావిధిగానే...** శ్రీకాకుళం జిల్లాలోని నందిగం మండలాన్ని పలాస డివిజన్ నుంచి టెక్కలి డివిజన్‌కు మార్చడం అనకాపల్లి జిల్లాలోని చీడికాడ మండలాన్ని నర్సీపట్నం డివిజన్ నుంచి అనకాపల్లి డివిజన్‌కు మార్చడం. కాకినాడ జిల్లాలోని సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుంచి పెద్దాపురం డివిజన్‌కు మార్చడం అద్దంకి రెవెన్యూ డివిజన్‌లోని అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు, జె. పంగులూరు, కొరిసపాడును ప్రకాశం జిల్లాలోకి మార్పు చేయడం కనిగిరి రెవెన్యూ డివిజన్‌లోని మర్రిపూడి, పొన్నలూరు మండలాల్ని కందుకూరు రెవెన్యూ డివిజన్‌లోకి మార్పు... ప్రకాశం జిల్లాలో విలీనం కందుకూరు డివిజన్‌లోని 5 మండలాలను ప్రకాశం జిల్లాకు మార్చడంతో పాటు... కందుకూరు డివిజన్‌లోని మిగిలిన రెండు మండలాలు అయిన

**వరికుంటపాడు, కొండాపురం మండలాలను కావలి డివిజన్‌లోకి మార్పు...** పలమనేరు డివిజన్‌లోని బంగారుపాలెం మండలాన్ని చిత్తూరు డివిజన్‌కు మార్పు చిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్‌లోని చౌడేపల్లి, పుంగనూరును మదనపల్లి రెవెన్యూ డివిజన్‌కు మార్చడం చిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్‌లోని సదుం, సోమలను మదనపల్లి జిల్లాలోని పీలేరు రెవెన్యూ డివిజన్‌కు మార్పు శ్రీ సత్యసాయి జిల్లాలో కొత్తగా మడకశిర రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కదిరి రెవెన్యూ డివిజన్‌లోని ఆమదగురు మండలాన్ని పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లో విలీనం పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లోని గోరంట్ల మండలాన్ని పెనుకొండ రెవెన్యూ డివిజన్‌లో చేర్చాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ మార్పుచేర్పుల తర్వాత ఈ డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేయనుంది.

# పాపాల భైరవుడు నారాయణ..

## రాజధాని అమరావతి నిర్మాణం కత్తి మీద సామే..?



**అమరావతి,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఈసారి మాత్రం మంత్రి పదవులో ఉండి ఇబ్బందుల పడుతున్నారు. ఇటు ప్రభుత్వ అధినేత చంద్రబాబు వద్ద, ఇటు రాజధాని రైతుల వద్ద నారాయణ విలన్ గా మారుతున్నారు. నారాయణ నిర?యాలు కాకపోయినా.. క్షేత్రస్థాయిలో అమలు చేసేది.. ప్రజలతో మాట్లాడేది ఆయనే కావడంతో మంత్రి నారాయణకు అటు..ఇటు.. రెండు వైపులా ఇబ్బందులు తప్పడం లేదు.రాజధాని అమరావతి పనులు వేగంగాచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు లక్ష కోట్ల రూపాయల వరకూ అప్పులు తెచ్చి మరీ పనులను ఆహ్వానించింది. ఒకటి కాదు.. రెండు కాదు.. రహదారుల నిర్మాణం, రోడ్ల వెడల్పు వంటివి కూడా రాజధాని ప్రాంతంలో చేపట్టాల్సి ఉంది.

**బాబు ఎప్పటికప్పుడు క్లాస్...** పనుల వేగంగా జరగడం లేదని చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు నారాయణకు అక్షింతలు వేస్తున్నారు. పనులను నిరంతరం పరిశీలిస్తున్నప్పటికీ పనులు చేపట్టడంలో వేగం పెరగకపోవడానికి మంత్రి నారాయణ కాకపోవచ్చు. అనేక కారణాలు ఆలస్యానికి రీజన్ అని అందరికీ తెలుసు. కానీ చంద్రబాబు మాత్రం మంత్రి పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సీఆర్డీఏ సమావేశంలోనూ పనులు జరుగుతున్న తీరును చంద్రబాబు ప్రశ్నిస్తున్నారు. మరొకవైపు రెండో విడత భూసమీకరణ కార్యక్రమం కూడా మంత్రి నారాయణకు తలనొప్పిగా మారింది. రైతులను ఒప్పించడానికి మంత్రి నారాయణ సతమవుతున్నారు. అదే సమయంలో కొందరు రైతులు అడ్డం తిరుగుతుండటంతో భూసేకరణ చేస్తామని బెదిరించి నారాయణ వారికి శత్రువుగా మారుతున్నారు.

**రోడ్ల విస్తరణ పనుల్లో భాగంగా...** తాజాగా మందడంలో రోడ్ల విస్తరణ పనుల్లో భాగంగా ఇళ్లను కోల్పోతున్న వారికి ప్రభుత్వం వేరే చోట స్థలాలను కేటాయించింది. దాదాపు వందల సంఖ్యలో ఇళ్లు రోడ్ల విస్తరణలో పోతున్నాయి. అయితే నారాయణ వారిని ఒప్పించడానికి తల ప్రాణం తోకకు వస్తుంది. నిన్న మందడంలో జరిగిన సభలో రైతు రామారావు మంత్రి నారాయణతో వాగ్వాదానికి దిగి గుండెపోటుతో మరణించారు. మరొకవైపు తమకు వరద నీరుచేరు ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలను ఇచ్చారని, అక్కడ తాము ఎలా ఉండగలమని చాలా మంది ఇళ్లు కోల్పోయిన వారు ప్రశ్నిస్తున్నారు. దీంతో కరవబోతే కప్పకు కోపం.. విడవమంటే పాముకు కోపంలా మంత్రి నారాయణ పరిస్థితి తయారైందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఇటు చంద్రబాబు వద్ద, అటు రైతుల చేత నారాయణ మాటలు పడుతూ అవస్థలు పడుతున్నారు.

# అమరావతి రైతులకు మద్దతుగా రంగంలోకి వైసీపీ..!!






**అమరావతి,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కూటమి ప్రభుత్వం వైసీపీ లక్ష్యం గా కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. ప్రభుత్వం పైన మాజీ సీఎం జగన్ పోరుబాట ప్రారంభించారు.అమరావతి వేదికగా కొద్ది రోజులుగా ఆసక్తి కర నిర్ణయాలు జరుగుతున్నాయి. తాజాగా అమరావతిలో సమస్యలను ప్రస్తావించిన రైతు రామారావు అస్వస్థతతో మంత్రి సమక్షంలోనే కుప్పకూలారు. ఆస్పత్రికి తీసుకెళ్లే లోగా ప్రాణాలు కోల్పోయారు. ఇప్పుడు రైతుల అంశం పైన వైసీపీ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ పరిణామం ఆసక్తి కరంగా మారుతోంది. అమరావతి పైన తొలి నుంచి వ్యతిరేక ముద్ర వేసుకున్న వైసీపీ లో కీలక మార్పు కనిపిస్తోంది. తాజాగా మందడంలో అమరావతి రైతు మంత్రి నారాయణ నిర్వహించిన సభకు హాజరై రోడ్ల విస్తరణ సమస్య పైన స్పందించారు. ఆ వెంటనే అస్వస్థతకు గురయ్యారు. మంత్రి కాన్వాయ్ లోనే ఆస్పత్రికి తరలించే సమయంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన పైన ఇప్పుడు వైసీపీ మంగళగిరి ఇంఛార్జ్ దొంతిరెడ్డి వేమారెడ్డి స్పందించారు. రాజధానిలో ఇలాంటి రైతు రామారావులు ఇంకా ఎంతమంది బలైపోవాలంటూ ఆయన ప్రశ్నించారు. సుమారు 30 వేల మంది రైతుల నుంచి భూములు తీసుకున్న ప్రభుత్వం, ఇప్పుడు మళ్లీ భూములు, ఇళ్లు తీసుకుంటామని చెప్పడం దుర్మార్గమని విమర్శించారు. రాజధాని ప్రాంతంలో రైతులను బతకనివ్వకూడదనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. భూమిని లాక్కుంటే రైతు ఎంత వేదన చెందుతాడో పాలకులకు అర్థం కావడంలేదని వ్యాఖ్యానించారు. రైతు రామారావు నుంచి భూమి, ఇల్లు మాత్రమే కాకుండా చివరకు ఆయన ప్రాణం కూడా తీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.2.77 లక్షల కోట్ల అప్పులు చేసిన చంద్రబాబు రాజధానిలో ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. ఒక్క రైతు సమస్యనైనా పరిష్కరించారా అని నిలదీశారు. రైతుల కోసం రూ.15 వేల కోట్లు ఖర్చు చేయలేని ప్రభుత్వం ఏ అభివృద్ధి చేస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన చంద్రబాబుకు రైతుల బాధలు అర్థం కావా అని ప్రశ్నించారు. భూసమీకరణ సమయంలో ఎన్నో హామీలు ఇచ్చారని, కానీ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. మొదట భూములు ఇచ్చిన రైతులకే న్యాయం చేయలేని చంద్రబాబు మళ్లీ భూసేకరణ చేస్తామని ఎలా చెబుతున్నారని విమర్శించారు. రాజధాని పేరుతో రైతుల జీవితాలను పూర్తిగా అగమ్యగోచరం చేశారని ఆరోపించారు. ఇచ్చిన హామీల ను అమలు చేయాలని రైతులు కోరుతున్నారని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ప్రాంతానికి వస్తున్నప్పటికీ ఒక్క సమస్య కూడా పరిష్కారం కావడం లేదని విమర్శించారు. వెంటనే రాజధాని రైతుల సమస్యలను పరిష్కరించాలని దొంతిరెడ్డి వేమారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వర్కింగ్ జర్నలిస్టులను విభజించొద్దు

- డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు ఇవ్వాలి
- డెస్క్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ డిమాండ్
- హైదరాబాద్ కలెక్టరేట్ ఎదుట భారీ ఎత్తున నిరసన, వినపత్రం అందజేత





**హైదరాబాద్,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** వర్కింగ్ జర్నలిస్టులను అక్రెడిటేషన్లు, మీడియా కార్డుల పేరుతో విభజించొద్దని డెస్క్ జర్నలిస్ట్స్? ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ(డీజేఎఫ్?టీ) రాష్ట్ర అధ్యక్షులు బాదిని ఉపేందర్, ప్రధాన కార్యదర్శి ఎస్కే మస్తాన్, కోరారు. డెస్క్ జర్నలిస్టులకు పాత పద్ధతిలోనే అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం లక్డీకాపూల్‌లోని హైదరాబాద్ కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ పత్రికలకు చెందిన డెస్క్ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు తీసేసి, మీడియా కార్డులు ఇవ్వడం సరికాదన్నారు. ఇది జర్నలిస్టుల పట్ల వివక్ష చూపినట్లు అవుతుందని స్పష్టం చేశారు. రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు కలిస్తేనే జర్నలిజం అవుతుందని చెప్పారు. మీడియా కార్డుల పేరుతో డెస్క్ జర్నలిస్టులను రెండో గ్రేడ్ వారిగా మార్చొద్దని చెప్పారు. అలాగే జీవో నంబర్ 252ను సవరించాలని, స్పోర్ట్స్, సినిమా, ఫీచర్స్, వెబ్, కల్చరల్, బిజినెస్, కార్టునిస్టులకు గతంలో లాగా అక్రెడిటేషన్ కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ కదిరవన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కేవీ రాజారామ్, డీజేఎఫ్టీ కోశాధికారి నిసార్, జాయింట్ సెక్రటరీ విజయ తదితరులు పాల్గొన్నారు.

**టీడబ్ల్యూజేఫ్, హెచ్‌యూజే, ఎస్‌జాట్ మద్దతు..** డీజేఎఫ్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమానికి టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, రాష్ట్ర నాయకులు రాజశేఖర్, హెచ్‌యూజే వర్కింగ్ ప్రెసిడెంట్ గంద్ర నవీన్, ప్రధాన కార్యదర్శి జగదీశ్ తదితరులు మద్దతు తెలిపారు. ఎస్‌జాట్ తదితర జర్నలిస్టు సంఘాలు సైతం మద్దతు ప్రకటించాయి.

**ఎవరూ ఆందోళన చెందొద్దు : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ**

డెస్క్ జర్నలిస్టులకూ గతంలోలాగే అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేలా చూస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. డెస్క్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్టీ) ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు శనివారం మహబూబాబాద్‌లో మంత్రిని కలిసి వినతిపత్రం అందించారు. వారి వెంట టీడబ్ల్యూజేఫ్ నేతలు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా వారు డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. అలాగే డెస్క్ జర్నలిస్టుల పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వారి వినతులపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని హామీనిచ్చారు. వెంటనే అధికారులతో మాట్లాడతానని వెల్లడించారు. జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా చూస్తానని హామీనిచ్చారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మంత్రిని కలిసిన వారిలో డెస్క్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్టీ)కమిటీ కన్వీనర్ కాంకూరి వెంకటేశ్వరరావు, కోకన్వీనర్లు కేతిరెడ్డి అచ్చిరెడ్డి, వంశీ, శాబాదు కరుణాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మహిళల్లో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి తీసేందుకే ముగ్గుల పోటీలు



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 27 (వార్తాప్రభ):** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెలేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది.ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ,త ృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని తెలిపారు.దీనిలో భాగంగా శనివారం ఎం.ఐ.జి కాలనీలో గల ఇందిరా మహిళా భవనం లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెలేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం,అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు.ఈ పోటీల వలన మహిళలలో ఉన్న స ృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుందన్నారు.పోటీలలో విజేతల ఎంపికలో విజయలక్ష్మి మరియు రమ్య జడ్జీలుగా వ్యవహరించారు.ఈ పోటీలలో 25 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు జ్యోతి,బి.లక్ష్మి,కళావతి మరియు ఫ్రెండ్స్ వెలేర్ అసోసియేషన్ సభ్యుడు అమ్మయ్య చౌదరి,శివరామ క ృష్ణతదితరులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలు -ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, డిసెంబరు 27: (వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని ఉత్తమ్‌నగర్‌లో ఉన్న వివేకానంద పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన 9వ, 10వ తరగతి గదులను స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్‌తో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉత్తమ్‌నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న వివేకానంద పాఠశాలలో నామమాత్రపు ఫీజులతో, ఎలాంటి లాభాపేక్ష లేకుండా నాణ్యమైన విద్య అందించడం అభినందనీయమన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు విద్యాబోధన అందించడం ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు పట్టుదలతో పాటు ఆసక్తితో చదివి తమ లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం ఉత్తమ్‌నగర్ కాలనీలోని పలు సమస్యలను సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి క ృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు విజయకుమార్, ప్రతినిధులు కెప్టెన్ సాయిబాబా, పాఠశాల కరస్పాండెంట్ సాయిబాబా గౌడ్, ప్రిన్సిపాల్ సంధ్యతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం

**నేరెడ్ మెట్, డిసెంబరు 27: (వార్తా ప్రభ ప్రతినిధి)** వైకుంఠ ఏకాదశి పర్వదినంసందర్భంగా ఈ నెల 30వ తేదీ మంగళవారం ఆనంద్‌బాగ్ బ ృందావన్ గార్డెన్స్‌లో చతుర్థ వార్షిక ద్వాదశ ఆవ ృతి సామూహిక విష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సునీల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో 3,333 మంది భక్తులు పాల్గొని సుమారు నాలుగు కోట్ల నామజపం చేయనున్నారని ఆయన పేర్కొన్నారు.ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై తోమాల సేవ, అర్చన, ఊంజల్ సేవ, కళ్యాణోత్సవం, పవళింపు సేవలతో పూజా కార్యక్రమాలు ముగుస్తాయని వివరించారు. భక్తులు కుటుంబసమేతంగా పాల్గొని స్వామి క ృపకు పాత్రులు కావాలని సునీల్ రెడ్డి కోరారు.

## అయ్యప్ప భక్తి మార్గం జీవితానికి దారి చూపుతుంది - డాక్టర్ అజిత్



**నేరేడ్ మెట్, డిసెంబరు 27: (వార్తా ప్రభ ప్రతినిధి)** అయ్యప్ప స్వామి భక్తి, నియమం, శరణాగతి ప్రతి భక్తుడి జీవితానికి దారి చూపుతాయని సీనియర్ గురు స్వామి డాక్టర్ అజిత్ కుమార్ గట్టు అన్నారు. మండల పూజ సందరరేగా నేరేడ్మెట్‌లోని శివ సాయి మందిరంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజా మహోత్సవాలను ఆయన పర్యవేక్షించారు.ఈ సందర్భంగాజరిగిన కార్యక్రమాల్లో అయ్యప్ప పల్లకి సేవ, పడి పూజ, అన్నదానం భక్తిశ్రద్ధలతో సాగాయి. పూజలను పూజారి నటరాజ శర్మ గురుస్వామి నిర్వహించగా, సీనియర్ గురు స్వాములు కాంతారావు, శేఖర్, రాజశేఖర్ రెడ్డి సేవలందించారు. అన్నదాన కార్యక్రమాన్ని రాజు గురు స్వామి నిర్వహించగా, అల్పాహారాన్ని క ృష? కాంతారావు అడ్లూరి ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాలు భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించాయని డాక్టర్ అజిత్ తెలిపారు. మండల పూజల ద్వారా శాంతి, ఐక్యత, ఆత్మబలం లభిస్తాయని పేర్కొంటూ, భక్తులు స్వామి క ృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, సేవకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫ్లెక్సీల నియంత్రణలో కమిషనర్ అలసత్వం

### జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబరు 27: (వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం: కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ఫ్లెక్సీల నియంత్రణలో మున్సిపల్ కమిషనర్ అలసత్వం ప్రదర్శిస్తున్నారని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు.శనివారం ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో విచ్చల విడిగా ఫ్లెక్సీలు అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్నా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని,అదేవిధంగా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ లో గల తెలంగాణ అమరవీరుల స్థూపం ముందు అమరవీరుల స్థూపం కనిపించకుండా మరియు పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహం ముందు మరియు విగ్రహం చుట్టు రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు,తోరణాలు ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్నారని, ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఆ మహనీయుడి విగ్రహం కనిపించకుండా తోరణాలు ఏర్పాటు చేయకూడదనే సోయి కూడా లేకుండా ఫ్లెక్సీలు,తోరణాలు కడుతున్న రాజకీయ పార్టీల వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి బస్టాండ్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మరియు పోస్ట్ ఆఫీస్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏవిధమైన ఫ్లెక్సీలు,తోరణాలు ఏర్పాటు చేయరాదని హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని ఎవరైనా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన యెడల చట్టరీత్య చర్యలు తీసుకోవాలని శనివారం విడుదల చేసిన ప్రకటనలో డిమాండ్ చేశారు.

# నేర రహిత "కమిషనరేట్"గా తీర్చిదిద్దుతాం!!

● వార్షిక నివేదిక వెల్లడించిన పోలీస్ కమిషనర్ ● గతేడాదితో పోల్చితే ఈ ఏడాది తగ్గిన నేరాల సంఖ్య ● ముందస్తు పోలీసింగ్, పటిష్టమైన నిఘా వ్యవస్థతో మెరుగైన ఫలితాలు ● రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా





**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)** అందరి సహకారంతో నేర రహిత "కమిషనరేట్"గా తీర్చిదిద్దుతాం అని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఈ మేరకు శనివారం సిపి కార్యాలయంలో 2025 వార్షిక నివేదిక వెల్లడించారు సిపి. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది తగ్గిన నేరాల సంఖ్య పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ముందస్తు పోలీసింగ్, పటిష్టమైన నిఘా వ్యవస్థతో మెరుగైన ఫలితాలు సాధించామని అన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిని ఉపేక్షించేది లేదన్నారు. మహిళలు, వృద్ధులు, పిల్లలు, యువత ప్రతిఒక్కరూ నిర్భయంగా జీవించే వాతావరణం కల్పించడమే తమ బాధ్యతన్నారు. ఆస్తి సంబంధిత నేరాలు రికవరీ చేశామన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ చేపట్టామన్నారు. మహిళల భద్రత కోసం షీ టీమ్స్ ద్వారా నిత్యం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ చైతన్య పరిచామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో సహకరిస్తున్న ప్రజలకు, ప్రజాప్రతినిధులకు మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ పోలీస్ కమిషనరేట్ పరిధిని నేర రహితంగా మార్చేందుకు పోలీసులు అంకితభావంతో పని చేస్తారని ఆయన హామీ ఇచ్చారు.

# లోపభూయిష్టమైన జీవో నెం. 252 ను తక్షణమే రద్దు చేయండి

### టీయూడబ్ల్యూజే, ఐజేయు డిమాండ్






**శేరిలింగంపల్లి,డిసెంబర్ 27 (వార్తాప్రభ):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే - ఐజేయూ) ఆధ్వర్యంలో నిర్వహించిన చలో రంగారెడ్డి కలెక్టరేట్ కు శేరిలింగంపల్లి జర్నలిస్టులు శనివారం భారీ ఎత్తున తరలి వెళ్లారు.శనివారం ఉదయం శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చందానగర్ పీజేఆర్ స్టేడియంలో సమావేశమైన జర్నలిస్టులు కొంగరకలాన్ లోని రంగారెడ్డి కలెక్టరేట్ కు ర్యాలీగా తరలి వెళ్లారు.అనంతరం రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా హాజరైన జర్నలిస్టులతో కలిసి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి,అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ లు మాట్లాడుతూ జర్నలిస్టుల అక్రెడిటేషన్ పాలసీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీ ఓ నం.252 లోపభూయిష్టంగా ఉందని వెంటనే ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రెండు కార్డుల సిద్ధాంతంతో జర్నలిస్టుల నడుమ చిచ్చు పెట్టే ప్రయత్నం మీడియా అకాడమీ లో ఉన్న పెద్దలు చేస్తున్నారని ఈ ప్రయత్నాన్ని తెలంగాణ జర్నలిస్టులు ఎట్టి పరిస్థితుల్లో సహించమని తేల్చి చెప్పారు. అక్రిడేషన్ల కుదింపుతో తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు కనీస గుర్తింపును కూడా రద్దు చేస్తారా అని ప్రశ్నించారు.తెలంగాణ జర్నలిస్టుల హక్కులను కాపాడుకోవడానికి మరో పోరాటానికి టీయూడబ్ల్యూజే సిద్ధమన్నారు.లోపభూయిష్టమైన జీవో 252 ను తక్షణమే ఉపసంహరించుకొని,కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన జీవో 239 ను కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన జర్నలిస్టులు ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోతే మరో పోరాటానికి టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు సిద్ధంగా ఉన్నారని తేల్చి చెప్పారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర,జిల్లా నాయకులు,శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని షేక్ కరీంబి మహిళ కేరళలో ప్రత్యక్షం..

### బంధువులుకు అప్పచెప్పిన ఎస్ ఐ.అర్జున్...






**పెనుగంచిప్రోలు, డిశంబర్ 27( వార్త ప్రభ)** ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు గ్రామంలోని తుఫాన్ కాలనీ చెందిన మతిస్థిమితం లేని షేక్ కరీంబీ తప్పిపోయి కేరళలో ప్రత్యక్షంఅయినది. ఈమే మూడు నెలలు క్రితం ఇంటి వద్ద నుండి వెళ్ళింది. ఈమే కీ సుమారు 49 సంవత్సరాలు. ఈమెకు ఒక కూతురు కూడ వుంది. ఈమే తమ్ముడు షేక్ చిన్నా బందుల గ్రామాలకు వెళ్లి వెతుకుతునేవునాడు. ఈమె రైలు లో కేరళ చేరుకుంది. ఈమే కు ఆరోగ్యం సరిగా లేక పోవడం తో మానవత్వం వున్న వారు కేరళ లో ఆసుపత్రి కీ తీసుకు పొగా అడ్రెస్స్ అడిగినపుడు పెనుగంచిప్రోలు, మా తమ్ముడు చిన్న అన్ని చెప్పడం తప్ప ఏమి చప్పక పోవడం తో పెనుగంచిప్రోలు అన్ని గుగుల్ ఆసుపత్రి వారు కొట్టగానే ఆంధ్రప్రదేశ్.. ఎన్ టీ ఆర్ జిల్లా పెనుగంచిప్రోలు రావడం తో పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ ఎస్ ఐ అర్జున్ కీ తెలిపారు.. ఎస్ ఐ అర్జున్, ఆమె తమ్ముడు షేక్ చిన్న కీ విషయం తెలపగా పోలీస్ వారు బంధువులు తో కలసి కేరళ కు వెళ్లి అతని సోదరీ షేక్ కరీంబీ ని తీసుకునివచ్చారు. శనివారం ఎస్ ఐ అర్జున్ సమక్షంలో షేక్ కరీంబీ ని ఆమె బందువులకు అప్పగించారు.. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్కు వచ్చిన సమాచారం పై యువతి ని తీసుకొచ్చేందుకు కేరళ రాష్ట్ర వెళ్ళిన ఆమె బంధువులు.

వార్తా ప్రభ

## హైదరాబాద్

## డివిజన్ అభివృద్ధికి సహకరించండి!!

● పనులకు 4కోట్ల నిధులు కేటాయించండి
● పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే కమిట్మెంట్ అభినందనీయం
● మాజీ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్



**పెద్దపల్లి/ రామగుండం: డిసెంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని పాత 20వ డివిజన్ నూతన 26వ డివిజన్ డివిజన్ అభివృద్ధికి సహకరించండి అని మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ ఎమ్మెల్యేను కోరారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యుడిని కలిసి డివిజన్ అభివృద్ధికి సంబంధించిన వివరాలను పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నాలుగు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు సంబంధించిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు మాజీ కార్పొరేటర్ హర్షం వ్యక్తం చేశారు. పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే కమిట్మెంట్ అభినందనీయం అని ప్రశంసించారు.

## శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శత రుద్రాభిషేకము, వాస్తు పూజ, వాస్తు హెూమాలు...





**కూకట్ పల్లి, డిసెంబర్27 (వార్తా ప్రభ):** కూకట్‌పల్లి వివేకానంద నగర్ కాలనీలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 34వ వార్షికోత్సవ మండల పూజల సందర్భంగా రెండవ రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు,యామిని దంపతులచే మహాన్యాస పారాయణము, శ్రీ అయ్యప్ప స్వామివారికి శత రుద్రాభిషేకము, వాస్తు పూజ, వాస్తు హెూమాలు, వాస్తు బలి వంటి విశేష పూజా కార్యక్రమాలు వేద మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి.అనంతరం ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన శ్రీ అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తికి ఏనుగు అంబారిపై కూకట్‌పల్లి గ్రామ పురవీధులలో ఘనంగా ఊరేగింపు మహెూత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే 31వ తేదీన జరగనున్న పడిపూజలో ప్రజలందరూ కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## వెంకటేశ్వర నగర్ 33 బ్లాక్ సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామకం...





**కూకట్ పల్లి, డిసెంబర్ 27(వార్తా ప్రభ):** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ 33 బ్లాక్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా శ్రీరాముల వెంకట్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆర్. చంద్ర మోహన్ సాగర్, కోశాధికారిగా ఇ. అరవింద్ నియమితులయ్యారు.గౌరవ సలహాదారులుగా సంజీవ్ రెడ్డి, హరినాథ్, వెంకటస్వామి సాగర్, భీమ్ రావు చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ బస్తీ యొక్క సమస్యలన్నీ ప్రజా ప్రతినిధి, అధికారుల ద ృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించే దిశగా పనిచేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ యాదవ్, సోములు, రామ్ చందర్, సోమయ్య, రాజేందర్, రవి చందర్, మురళి, యాదగిరి, రమేష్ చారి, అశోక్, శంకర్ సాగర్, శ్రీకాంత్, నరేష్, బాల సిద్ధులు, సాయిరాం, నర్సింహా, చంద్ర సాగర్, సోమేశ్, భవాని శంకర్, శ్రీకాంత్, శ్యామ్ రాజ్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## బీజేపీ ఇక, బాబు పక్షమే.. రీజన్ ఇదే.. !


ఏపీలో కూటమిగా ఏర్పడి.. ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్న కూటమి పార్టీల్లో బీజేపీ ఒకటి. 2024లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ-జనసేన పార్టీలతో జట్టుకట్టి బీజేపీ విజయం దక్కించుకుంది. 8 మంది ఎమ్మెల్యేలు.. ముగ్గురు ఎంపీలు గత ఎన్నికల్లో గెలుపు గుర్రం ఎక్కారు. వాస్తవానికి ఉమ్మడి ఏపీ సంగతి ఎలా ఉన్నా.. విభజన తర్వాత.. ఈ రేంజ్‌లో బీజేపీ ఏపీలో విజయం దక్కించుకోవడం ఇదే తొలిసారి. అసెంబ్లీలో 8 మంది కమలం పార్టీ నాయకులు.. పార్లమెంటుకు ముగ్గురు ఎన్నిక కావడం ఆ పార్టీకి భారీ బూస్ట్ ఇచ్చిందనే చెప్పాలి. అయినప్పటికీ.. వచ్చే ఎన్నికల నాటికి.. కూటమిగానే బీజేపీ ఉంటుందా? అనే విషయంలో మాత్రం అనేక సందేహాలు ఉన్నాయి. 1) 2024 ఎన్నికలకు ముందు టీడీపీ అధినేత చంద్రబాబుప్రకటించిన సూపర్ సిక్స్ హామీలపై బీజేపీ మౌనంగా ఉంది. 2) కూటమిలో ఉన్నప్పటికీ.. కూటమిఅజెండాకు పెద్దగా ప్రాధా న్యం ఇవ్వకపోవడం. ఈ రెండు కారణాలతో కూటమిలోనే బీజేపీ ఉన్నప్పటికీ.. అనేక సందేహాలకు అవకా శం ఇచ్చినట్టు అయింది. నిజానికి ఇప్పటి వరకు బీజేపీ కూడా.. అనుసరించిన విధానం.. తనకు మేలు జరుగుతుందంటే.. ఏ పనినైనా చేస్తుందన్న వాదన ఉంది. దీంతో ఇప్పుడు కాకపోతే..వచ్చే ఎన్నికల నాటికి అయినా.. బీజేపీ వైసీపీతో అంతర్గతంగా చేతులుకలిపే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ నడిచింది. దీనికి తోడు కూటమి నాయకులు చంద్రబాబు, పవ న్ 15 ఏళ్ల కూటమి గురించి చెబుతున్నా.. బీజేపీ నాయకులు స్పందించలేదు. దీంతో బీజేపీ వ్యవహారంపై అన్ని వర్గాల్లోనూ అనుమానాలు ఉన్నాయి. అయితే.. తాజాగా మారుతున్న పరిణామాలతో బీజేపీ ఇక, సీఎం చంద్రబాబును వదిలి పెట్టే ప్రసక్తి ఉండదని పరిశీలకులు అంటున్నారు. అంత బలంగా బాబే బీజేపీతో బంధం పెంచుకుంటున్నారని చెబుతున్నారు. 1) బీజేపీ కోరినవన్నీ సీఎం చంద్రబాబు చేస్తున్నారు. పార్టీ ఓటు బ్యాంకు, సీటు బ్యాంకుతో సంబంధం లేకుండా.. రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ నాయకుడు, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహాలను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. 2) రాజధాని అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహానికంటే కూడా ముందే.. వాజ్ పేయి విగ్రహాన్ని ఆవిష్కరించా రు. అంతేకాదు.. త్వరలోనే వాజ్ పేయి స్మృతి వనాన్ని ఏర్పాటు చేసేందుకు కూడా చంద్రబాబు అనుమతి ఇచ్చారు. ఈ ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందన్నారు. గురువారం వరకు జరిగిన వాజ్ పేయి-మోడీ సుపరిపాలన యాత్రలకు చంద్రబాబు సంపూర్ణంగా సహకరించారు. అంతేకాదు.. టీడీపీ నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహించారు. 4) ఎక్కడ అవకాశం వస్తే.. అక్కడ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విజయాలను, ఆయన పాలనను కూడా చంద్రబాబు కొనియాడుతూ.. జోష్ నింపే ప్రయత్నం చేస్తున్నారు. 5) కేంద్రంతో ఎలాంటివివాదాలు పెట్టుకోకుండా.. రాష్ట్రానికి రావాల్సిన నిధులను, వనరులను తెచ్చుకుం టున్నారు. ఇలా.. బీజేపీతో బాబు బంధం వేసుకుంటున్న నేపథ్యంలో బీజేపీ నే ఇప్పుడు బాబు లేకుండా ఉండే పరిస్థితి లేదని అంటున్నారు పరిశీలకులు.

## నిమ్రా ఫార్మసీ కళాశాలలో లో కెరీర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 27(వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యవక్తగా సత్యనారాయణ పసుమర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ పరిశోధన సంస్థల వివరాలు, అరబిందో కంపెనీ లో ఉద్యోగ అవకాశాలు ఎలా పొందాలి, ఏ విధంగా సిద్ధం అవ్వాలి అనే అంశాలను వివరించారు. వివిధ దశలలో తీసుకోవాల్సిన కీలక నిర్ణయాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జనార్ధన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ కృష్ణ అధ్యాపకులు డాక్టర్ రవికుమార్,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మమతల కోవెల మా ఇల్లు



అదిగో అదిగో మా ఇల్లు
అనురాగాల పొదరిల్లు
మమతల కోవెల మా ఇల్లు
మమకారాల హరివిల్లు
అందరు మెచ్చే మా ఇల్లు
ఆనందానికి పుట్టిల్లు
అమ్మానాన్నల ప్రేమతో
అన్యోన్యతతో విలసిల్లు
తేనెలొలికే మా ఇల్లు
తోచును తొలకరి చిరుజల్లు
త్యాగానికది చిరునామా
వ్యక్తం చేయును ధీమా
మనోహరమైన మా ఇల్లు
ఆత్మీయతకు ఆనవాళ్లు

ఇంటిలో ఉండే అందరూ
మంచి మనసే ఉన్నోళ్లు
మల్లెతీగలా బంధాలు
పల్లెసీమయే మా ఇల్లు
ప్రేమలు చిందే హృదయాలు
సమైక్యతతో శిబిల్లు
కోవెలలాంటి మా ఇల్లు
తల్లిదండ్రులు ఇలవేల్పులు
భగవంతునికిది మందిరము
భక్తితో ఉంటాం అందరము

**-బాలబంధు గద్వాల సోమన్న,**
**ఎమ్మిగనూరు,కర్నూలు జిల్లా ,సెల్:9966414580**

## ఈ పార్క్ ప్రజలది దీన్ని శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత కూడా స్థానికులదే -ఎమ్మెల్యే బొండా ఉమ

**పార్కుల చుట్టూరు ఫెన్సింగ్ ను ఏర్పాటు చేసి నిరంతరం సీసీ కెమెరాలు ద్వారా పర్యవేక్షిస్తూ అల్లరి మూకలను నియంత్రిస్తాం**





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ పార్క్ ప్రజలది దీన్ని శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత కూడా స్థానికులదే అని ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం ఉదయం సెంట్రల్ నియోజకవర్గంలోని 62వ డివిజన్ ఎల్ బి ఎస్ నగర్ వికలాంగుల హాస్టల్ వద్ద, 33 వ డివిజన్ ముత్యాలంపాడు, అల్లూరి సీతారామరాజు పార్క్ వద్ద ఏలూరు గట్టుమీద అభివృద్ధి చేసిన పార్క్ ను బొండా ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గంలోని 21 డివిజన్లలో ఉన్న ఓపెన్ ప్లేసులు, పార్కులను పూర్తిగా ఆధునీకరించి ప్రజల వినియోగంలోకి తీసుకువస్తున్నామని, ఎంత ఖర్చైనా స్థానిక మహిళలు, సీనియర్ సిటిజన్లు, పిల్లలు సహా అందరికీ ఉపయోగపడే విధంగా పార్కులను అభివృద్ధి చేయడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. 62వ డివిజన్, ఎల్బీఎస్ నగర్‌లోని విజయవాడ నగరపాలక సంస్థ ?43 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఉద్యానవనం అభివృద్ధి చేశారని, ముత్యాలంపాడు ఏలూరు కాలువ గట్టు వద్ద 15 వ సాధారణ నిధులతో ఒక కోటి రూపాయల వ్యయంతో ప్రజల కోసం ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు పార్కులను అభివృద్ధి చేశారని అన్నారు. గతంలో చెత్త, దుర్వాసనతో నిండి ఉపయోగం లేకుండా ఉండేదని, ఎన్నికల సమయంలో స్థానికులు ఈ పార్కును అభివృద్ధి చేయాలని తనను కోరారని, ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఈ పార్కులను పూర్తిగా ఆధునీకరించామని అన్నారు. ఈ పార్క్ అభివృద్ధితో పిల్లలు రోడ్లపై ఆడకుండా సురక్షితమైన ప్లే ఏరియాలో ఆడుకునే అవకాశం కల్పించామని, మహిళలు, యువత కోసం ఆధునిక జిమ్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేశామని, అలాగే సీనియర్ సిటిజన్లు నడక చేయడానికి అనుకూలంగా సాండ్ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసారన్నారు. ఈ పార్క్‌ను కేవలం నిర్మించి వదిలేయకుండా, నిరంతర నిర్వహణ కోసం స్థానికులతో కలిసి కమిటీలను ఏర్పాటు చేస్తామని, ఫుల్‌టైమ్ స్థానిక వాచ్‌మన్‌ను నియమించి పార్క్ ఎలాంటి నష్టం చెందకుండా అన్ని చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు, అవసరమైన చోట ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ పార్క్ లో ప్రజలు చెత్త వేయరాదని, సీసీటీవీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ ఉంటుందని, తడి చెత్త, పొడి చెత్త సేకరణకు ఇప్పటికే సిబ్బంది రోజూ ఇంటి వద్దకే వస్తున్నారని, అయినా పార్కుల్లో చెత్త వేయడం సరికాదని ప్రజలను కోరారు. ఈ పార్కులో స్థానిక కమిటీతో సమావేశం నిర్వహించి, ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తామని, ప్రజల ఆరోగ్యం పరిరక్షణ, ఆనందకరమైన జీవన విధానం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ఎల్బీఎస్ నగర్ పార్కును అందరూ ఆహ్లాదకర వాతావరణంలో సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు అలంపూరు విజయలక్ష్మి, శర్వాణి మూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పార్క్స్) ప్రభాకర్, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్

- ప్రజాదర్బార్ లో వచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం
- పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు వెల్లడి
- అర్జీలతో భారీగా తరలివచ్చిన ప్రజానీకం





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే కూటమి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి వారం క్రమం తప్పకుండా 'ప్రజాదర్బార్' కార్యక్రమం నిర్వహిస్తుందని టిడిపి నాయకులు వెల్లడించారు. ..ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరగకూడదనే ఉద్దేశ్యంతో ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గంలో ప్రతివారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 53వ డివిజన్ గణపతి రావు రోడ్డులో గల ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంప్ కార్యాలయంలో శనివారం ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో కలిసి టిడిపి నాయకులు ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజాదర్బార్ కి అధిక సంఖ్యలో ప్రజలు తమ సమస్యలపై అర్జీలతో తరలిరావటం జరిగింది. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షురాలు నందే విజయలక్ష్మి అధ్యక్షత వహించగా, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లాహ్ ఇతర టిడిపి నాయకులు ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీపై సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు అందించారు. అధికారులు కొన్ని అర్జీలను అక్కడిక్కడే పరిష్కరించారు. ఈ ప్రజా దర్బార్ లో రేషన్ కార్డ్ మ్యాపింగ్, కొత్త రేషన్ కార్డ్, టిడ్కో ఇళ్లు, ఇంటి స్థలాలు, వితంతు, ఒంటరి మహిళల పెన్షన్లు, దివ్యాంగుల పెన్షన్లు, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ సమస్యలు, సీనియర్ సిటిజన్ సమస్యలపై ప్రజలు ఎక్కువగా అర్జీలు పెట్టుకున్నారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ ఈ ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి సమస్యను ఆన్‌లైన్ చేసి ఫిర్యాదు చేసిన వారి సెల్‌ఫోన్‌కు మెసేజ్‌ను కూడా పంపుతున్నామని, ప్రజాదర్భార్‌లో తెలియజేసిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా , గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ , పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు షేక్ నసీమా,, తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి పితానీ పద్మ, పశ్చిమ నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు ఎమ్. చైతన్య, ఐటిడిపి ప్రధాన కార్యదర్శి బి.రమేష్ , క్లస్టర్ ఇన్చార్జ్ షేక్ సభానీ , కొ-క్లస్టర్ ఇన్చార్జిలు కొప్పుల గంగాధర రెడ్డి, ఎమ్.డి అన్సర్, బూత్ కన్వీనర్ శ్రీనివాసరావు, ఐటిడిపి కార్యనిర్వహక కార్యదర్శులు పి.దుర్గా, బి. రోహిణి ప్రియ, డివిజన్ నాయకులు శ్రీనివాసరావు, దుర్గా , పార్వతి లతో పాటు ప్రభుత్వ శాఖల నుంచి సివిల్ సప్లయ్స్ ఎ.ఎస్.వో, టిడ్కో జె.వో, సచివాలయ సిబ్బంది, పోలీస్ విభాగ సిబ్బంది, హెల్త్ , ఎలక్ట్రిక్ , కార్పొరేషన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## హరిత గోపాలం పథకం - పాడి రైతులకు నూతన సంవత్సరపు కానుక

**ఎన్డీయే కూటమి ప్రభుత్వం నిర్ణయాన్ని హర్షించిన కృష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గం**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా మిల్క్ యూనియన్ విజయవాడ ఫ్యాక్టరీ ఆవరణలో కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ అధ్యక్షతన విలేకరుల సమావేశంలో ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో పశువుల మేత కొరతను సమర్థవంతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో, గ్రామీణ ప్రాంతాల్లో ఎమ్ జి ఎన్ ఆర్ ఆర్ ఈ జి ఎస్ కింద పశు గ్రాసం సాగును ప్రోత్సహిస్తూ, పశు గ్రాస క్షేత్రాలు మరియు మేత నర్సరీల ఏర్పాటుకు హరిత గోపాలం పథకం ద్వారా కూటమి ప్రభుత్వం అనుమతి మంజూరు చేయడం హర్షణీయమని ఛైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. ఈ కీలక నిర్ణయానికి అనుమతి మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కి, మరియు ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ, కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం కూటమి ప్రభుత్వం పాడి రైతులకు అందించిన నూతన సంవత్సరపు కానుకగా అభివర్ణించారు. శనివారం జరిగిన సమితి పాలకవర్గ సమావేశంలో, ఈ పథకాన్ని మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.

**హరిత గోపాలం పథకం ద్వారా లభించే ప్రయోజనాలు:** పశు గ్రాస క్షేత్రాలు మరియు పశు గ్రాస నర్సరీల ఏర్పాటుకు ఎమ్ జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకం కింద ఆర్థిక ప్రోత్సాహం పశు గ్రాస క్షేత్రాలు మరియు పశు గ్రాస నర్సరీల ఏర్పాటుతో సంవత్సరమంతా పశు గ్రాస అందుబాటులో ఉంటుంది తద్వారా,పాడి పశువుల ఉత్పాదకత పెరిగి, పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన తెలిపారు. మహిళలకు పశు గ్రాస సాగు ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అవకాశాలు కలుగుతాయని,రైతులు పశు గ్రాసాన్ని మామిడి మరియు పామ్ ఆయిల్ తోటల్లో అంతర పంటగా సాగు చేసి అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.ప్రభుత్వ స్థలాలు, కమ్యూనిటీ స్థలాలు , దేవాదాయ భూములలో గడ్డి పెంచుకొనే వేసులబాటు పశు గ్రాస క్షేత్రాల ఏర్పాటు, పశువుల హాస్టల్స్ స్థాపనకు ప్రోత్సాహం ఇవ్వడం రైతుల సంక్షేమం మరియు అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వ నిబద్ధతకు స్పష్టమైన నిదర్శనమని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఈ సందర్భంగా తెలిపారు.కృష్ణా మిల్క్ యూనియన్ పరిధిలోని పాడి రైతులకు మేలైన పశు గ్రాస విత్తనాలు మరియు కనుపులు అందించి వారిని పశు గ్రాస క్షేత్రాలు మరియు మేత నర్సరీల ఏర్పాటుకు ప్రోత్సహించి, ఈ హరిత గోపాలం పథకానికి యూనియన్ తమ వంతు సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమం లో మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు, కృష్ణా మిల్క్ యూనియన్ పాలక వర్గ సభ్యులు, ట్రస్ట్ సభ్యులు మరియు ఫీడ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా బాస్కెట్ బాల్ పోటీల్లో కెబిఎన్ ప్రతిభ



**విజయవాడ పశ్చిమ, డిసెంబరు 27: (వార్తా ప్రభ ప్రతినిధి)**బెంగళూరులో త్వరలో జరుగబోయే దక్షిణ భారత విశ్వవిద్యాలయాల స్త్రీల బాస్కెట్బాల్ పోటీల్లో పాల్గొనే కృష్ణా విశ్వవిద్యాలయ జట్టుకు తమ కళాశాల విద్యార్థినులు ఎంపికైనట్లు కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. శనివారం కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన స్థానిక ఆంధ్ర లయోలా కళాశాలలో డాక్టర్ ఎమ్మార్ఏఆర్ పీజీ సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన కృష్ణా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల స్త్రీల బాస్కెట్బాల్ పోటీలో తమ కళాశాల తృతీయ స్థానం పొందినట్లు చెప్పారు. ఈ విజయం ద్వారా తమ విద్యార్థినులు బి.సత్య, స్వాతి దక్షిణ భారత స్థాయి జట్టుకు ఎంపికయ్యారన్నారు. కళాశాల సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ తమ విద్యార్థినులను ఉత్తమ క్రీడాకారిణులుగా తీర్చిదిద్దుతున్న కళాశాల వ్యాయామ విభాగాధిపతి డి.హేమచంద్రరావుని అభినందించారు. రతన్ టాటా ఇంక్యుబేషన్ హబ్ సీఈఓ జి.కృష్ణన్, ఎస్ ఆర్ ఎస్ వి బీఈడీ కళాశాల సెక్రటరీ మాజేటి సతీష్, ఎస్ కే పి వి వి హిందూ హై స్కూల్స్ విద్యా సంస్థల పరిపాలనాధికారి డాక్టర్ వి నారాయణ రావు తదితరులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## సెక్యులర్ వ్యవస్థను కాపాడేది కమ్యూనిస్టులే- దోనేపూడి శంకర్



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా పాతబస్తీ గొల్లపాలెం గట్టు 50 డివిజన్ లో ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమరవీరులను స్మరిస్తూ జరిగిన సభకు డివిజన్ పార్టీ కార్యదర్శి మోకా దుర్గారావు ఇలియాస్ చిన్న అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ప్రసంగిస్తూ భారత స్వతంత్ర సంగ్రామంలో ఇసుమంత పాత్రలేని సంఘపరివార శక్తులు దేశభక్తి గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కాళ్ళు మొక్కి కప్పం గట్టి అధికారాన్ని కాపాడుకున్న సంస్థానా దిశలు ఈరోజున బిజెపిలో కేంద్ర మంత్రులుగా, ముఖ్య మంత్రులుగా కీలకమైన స్థానాల్లో ఉన్నారని, దేశం కోసం త్యాగం చేసిన కమ్యూనిస్టులు 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్లో ఎస్వీ ఘాటే ప్రధాన కార్యదర్శిగా సిపిఐ ఏర్పడిందని ఆనాడే సంపూర్ణ స్వతంత్ర నినాదాన్ని ముందుకు తీసుకువెళ్లిందని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని కనీసం లాఠీచార్జి దెబ్బలు తిన్న నాయకుడు బిజెపిలో ఒక్కరు కూడా లేరని" దయ్యాలు వేదాలు వలిస్తున్నట్లుగా" భారతీయ జనతా పార్టీ నాయకులు నరేంద్ర మోడీ అమిత్ షాలు దేశభక్తి గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. మహాత్మా గాంధీని చంపిన ఈ దేశభక్తులు దురదృష్టవశాత్తు. ఈ దేశాన్ని పరిపాలిస్తున్నారని మోప్రగల్బాలు పలుకుతున్నారని అర్బన్ నక్సలైట్లు అని ముద్ర వేసి పట్టణ ప్రాంతాల్లో ప్రజల కోసం ప్రజా సమస్యలపై పోరాటం చేసే కమ్యూనిస్టులపై ఉక్కు పాదం మోపాలని చూస్తున్నారని భవిష్యత్తులో కమ్యూనిస్టులు అందరూ కలిసి ఒకే జెండాగా దాల్చాలని అదే కమ్యూనిస్టులుగా అందించేటువంటి నిజమైన నివాళి అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మోడీ, ప్రభుత్వానికి భాకాలు ఊదుతున్నారని, అదాని ఆంధ్రప్రదేశ్గా ఈ రాష్ట్రాన్ని మార్చుటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆ వైపుగా ప్రైవేటీకతవైపు, కార్పొరేట్లవైపు ప్రభుత్వం అడుగులు వేస్తున్నారని విమర్శించారు. అనంతరం సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడిపైడియా ప్రసంగిస్తూ గొల్లపాలెం గట్టు ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే పోరాట చరిత్ర ఉందని, సుఖ మంచి రంగారావు ఎస్ వెంకటేశ్వరరావు కాగితాల కృష్ణమూర్తి కొంద్ర బాబురావు నడకుదిటి హేమరాజ్ మరియు గాడి మాణిక్యాలరావు వంటి వారు ప్రజలతో మమేకమై ఈ ప్రాంతంలో స్థానికంగా అనేక ఉద్యమాలు నిర్మించారని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరము పునరకితం కావాలని తాడి పైడియా అన్నారు . తొలుత అమరవీరులు సుంకర భాస్కరరావు గాడి మాణిక్యాలరావుల శాఖ వద్ద పతాకావిష్కరణ గావించి అనంతరం కార్మిక విజ్ఞాన సమితి వద్ద 37 మంది అమరవీరుల చిత్రపటాలతో కూడిన ఫ్లెక్సీ వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం కార్మిక విజ్ఞాన సమితి వద్ద ప్రజలకు 100 సంవత్సరాల పండుగ సందర్భంగా ఫలాలను పంచటం జరిగింది.. పై కార్యక్రమాలలో నగరపార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కొట్టు రమణారావు.., నగర కార్యవర్గ సభ్యులు,సింగరాజు సాంబశివరావు నగర సమితి సభ్యులు పగిడి కత్తుల రాము, గాడి రాము, మురుగేషన్ రాము, పిట్టా అప్పారావు, బి,, నరసింహరాజు,. కాగితాల కనకారావు, టీ ధనుంజయ కుమార్, మహిళా సమాఖ్య నాయకురాలు రావాడ దేవుడమ్మ, ఏ ఐ వై ఎఫ్ నాయకులు లంకె సాయి, పీత శేఖర్, బి. వాసు, చేకూరి నాగేశ్వరరావు. సయ్యద్ హకీమ్, ఎం గోపికృష్ణ, చెక్క శ్రీనివాసరావు, పేటేటి రాజేష్, తుపాకులు నాగేశ్వరరావు, ఒడుగు శ్రీనివాసరావు,,జి చందర్రావు, కర్రీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# జగన్ పుట్టినరోజున వైసీపీ పేటీఎం బ్యాచ్ అల్లర్లు సృష్టించటం సిగ్గుచేటు...

## గర్భిణీని కాలితో తన్ని అరాచకం సృష్టించిన వారిని అరెస్ట్ చేయాలి.... టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ .....



**అమరావతి డిసెంబరు 27: (వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో జగన్ రెడ్డి పుట్టినరోజు కొన్ని ప్రాంతాల్లో వైసిపి పేటియం బ్యాచ్ వికృత అరాచకాలు. బహిరంగంగా జంతుబలిలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మండిపడ్డారు. అమరావతిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో వేట కొడవళ్ళతో జంతువులను బలి చేసి జగన్ చిత్రపటాలకు ఫ్లెక్సీలకు రక్తాభిషేకం చేయడం సిగ్గుచేటు అన్నారు పుట్టినరోజున జంతు బలులా? పోస్టర్లపై రక్తం చల్లడం ఇది ప్రజాస్వామ్యమా ? వైసిపి పార్టీల పైశాచికత్వమా ? వైసిపి పార్టీల తమ చేష్టలు గొర్భిణీపై దాడులా? మూగజీవాల ను వేట కొడవళ్లతో నరికి ఆ రక్తాన్ని జగన్ ఫోటోలపై ఫ్లెక్సీ ల పై చల్లటం తో ఆ ప్రాంత ప్రజలంతా భయభ్రాంతులకు చెందారని ఆయన విమర్శించారు వైసిపి పేటియం బ్యాచ్ బెదిరింపు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆయన విమర్శించారు ఇదేనా వైసీపీ భవిష్యత్ విజన్? అంటున్నారని ఆయన విరుచుకుపడ్డారు రాష్ట్రంలో వైసీపీ మళ్ళీ అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు ఎలా ఉంటుందో ? సైకో బ్యాచ్ రప్పరప్ప అంటూ వీరంగమాడుతున్న వైసీపీ సైకోలా తీరు చూసి రాష్ట్ర ప్రజలంతా నిసిగ్గుగా చూస్తున్నారన్నారు అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ఉరవకొండ శింగనమల లో జగన్ పుట్టినరోజు వేడుకల్లో గోల వద్దు అన్నందుకు గర్భిణీ స్త్రీని పొట్ట మీద కాలితో తన్ని అరాచకం సృష్టించిన వైసీపీ కార్యకర్తలపై పోలీసులు కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఇదేనా నువ్వు మళ్ళి వచ్చి చేసేది అంటూ జగన్ రెడ్డి అని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు చర్చించుకుంటున్నారని ఆయన తెలిపారుశ్రీ సత్యసాయి జిల్లాలో మూగజీవాలను బలి ఇచ్చి రక్తాభిషేకం చేసిన వైసీపీ సైకో మూక వికృత చేష్టలు చూసి రాష్ట్రము మొత్తం నివ్వెరపోయిందని ఆయన తెలిపారు జగన్మోహన రెడ్డి మళ్ళీ వస్తే వాళ్ళ భవిష్యత్తు తలుచుకుని రాష్ట్రము మొత్తం వణికి పోతున్నారని ఆయన తెలిపారుద్వారకాతిరుమలలో 'మ్యాజిక్ ఫిగర్ 88 దాటగానే.. 2029లో గంగమ్మ జాతరలో వేట తలలు నరికినట్టు రప్పా.. రప్పా నరుకుతామని. ఒక్కొక్కడిని..” అని రాశారని. అసలు వైసీపీ సైకో బ్యాచ్ మనుషులేనా? అని ఆయన ప్రశ్నించారు ఎక్కడైనా పుట్టినరోజులు అంటే కేకులు కట్ చేసుకుంటారు కానీ ఇక్కడ మూగజీవులను వేట కొడవళ్లతో బహిరంగ ప్రదేశాల్లో నరికి ఆ రక్తాన్ని జగన్ ఫ్లెక్సీల పైన ఫోటోలపై చల్లటం ఏంటని? దేనికి సంకేతం అని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు కూటమి ప్రభుత్వం రాష్ట్రములో వచ్చాక ముఖ్యమంత్రి చంద్రన్న నేతృత్వంలో రాష్ట్రం లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, వైసిపి చేస్తున్న ఇలాంటి చేష్టల వల్ల రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను దెబ్బ తీసేందుకు వైసిపి కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు పుట్టపర్తి ధర్మవరం నియోజకవర్గాల్లో ఇదే తంతుగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహించి రోడ్లపై గొర్రెల తలను నరికితం జగన్ ఫ్లెక్సీ లకు అభిషేకం చేయడం దుర్మార్గం అన్నారు గోపాలపురంలో కూడా వివాదాస్పద వ్యాఖ్యలతో జగన్ ఫ్లెక్సీ పై రక్తం చల్లటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు అనంతపురం కళ్యాణదుర్గం ఉరవకొండ శింగనమల నియోజకవర్గంలో జిల్లా తలను నరికి రక్తంతో జగన్ ఫ్లెక్సీలు అభిషేకం చేయడం చేసిన వైసీపీ కార్యకర్తల పై కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు రాప్తాడు నియోజకవర్గం లో గొర్రెను బలిచి వైసిపి కార్యకర్తలు వేడుకలు జరుపుకోవడం దుర్మార్గమన్నారు ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా ప్రవర్తించిన వైసీపీ పేటీఎం బ్యాచ్ పై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆయన డిజిపి కి పంపిన లేఖలో డిమాండ్ చేశారు

## నేడు మాముడూరుకు మంత్రి ఆనం రాక

**చేజర్ల డిసెంబర్ 27 (వార్తాప్రభ)** ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి బాటలో భాగంగా ఆదివారం సంగం – మాముడూరు రోడ్డు నుండి నడిగడ్డ అగ్రహారం వరకు ఉన్న బీటీ రోడ్డుని 60 లక్షల నిధులతో సిసి రోడ్డుగా చేపట్టనున్న పనులను రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరుగునని ఈ కార్యక్రమానికి ఆత్మకూరు నియోజకవర్గ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని ఆత్మకూరు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు మరియు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరు గిరినాయుడు తెలిపారు.

## చిట్టిబాబుకు మైనార్టీ నేతల సత్కారం



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 27(వార్తా ప్రభ ప్రతినిధి):** ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియామకమైన సందర్భంగా కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు ను కొండపల్లి మున్సిపాలిటీ టిడిపి నాయకులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించి పూల మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండపల్లి మున్సిపాలిటీ పాలనను గాడిలో పెట్టిన ఘనత సాధించి, పార్టీ పెద్దల మన్నలను పొందారని అన్నారు. విధేయత, నైపుణ్యత కలిగిన చిట్టి బాబుకు జిల్లా పదవి రావటం శుభపరిణామామని ఆయన భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ మైనార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎంఏ హైదర్, ఎండి గౌస్,మోజు, షేక్ బాషీ, షేక్ బాజీ,కాలేషా వలి,అక్రమ్, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) సూచన లతో టిడిపి పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ సెల్ కమిటీ ప్రకటన

### అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా తమీమ్ అన్సార్, షేక్ సుభానీ నియామకం





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సూచనలతో టిడిపి పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ సెల్ కమిటీని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ శనివారం ప్రకటించింది. పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా తమీమ్ అన్సార్, ప్రధాన కార్యదర్శిగా షేక్ సుభానీ లను నియమించటం జరిగింది. వీరిద్దరితో పాటు మరో 16 మందితో టిడిపి పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ సెల్ కమిటీ ను ప్రకటించారు.

## కస్తూర్బా పాఠశాల విద్యార్థులతో డిప్యూటీ ఈవో



**అనుమసముద్రంపేట డిసెంబర్ 27 (వార్తాప్రభ)** ఏఎస్ పేట మండలంలోని కస్తూర్బా పాఠశాలను డిప్యూటీ ఈవో జానకి రామయ్య పదో తరగతి వంద రోజులు యాక్షన్ ప్లాన్ లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు షైనింగ్ స్టార్స్, రైసింగ్ స్టార్స్, విద్యార్థులకు నిర్వహించిన పరీక్ష ఫలితాలను పర్సనలైజేషన్ అడాప్టివ్ లెర్నింగ్ ను పరిశీలించారు. అలాగే ఉపాధ్యాయినీల హాజరు పట్టి పరిశీలించి విద్యార్థునీలా పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మమ్మ, ఉన్నారు.

## శివాజీ మాటలు మహిళల స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నాయి

**● త్రిముఖ హీరోయిన్ దాసరి సాహితి.● శివాజీ పై మండిపడ్డ త్రిముఖ హీరోయిన్.**




**మచిలీపట్నం డిసెంబరు 27: (వార్తా ప్రభ ప్రతినిధి)** ఇటీవల హీరోయిన్ లు వస్త్రాదరణ పై సీనియర్ నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలపై త్రిముఖ సినిమా హీరోయిన్ సాహితీ దాసరి మండిపడ్డారు. నటుడు శివాజీ మాటలతో ఆమె విభేదించారు. సాహితి దాసరి త్రిముఖ సినిమా రిలీజ్ ప్రమోషన్ లో భాగంగా మచిలీపట్నం వరం సెంట్రల్ మాల్ కు చిత్ర యూనిట్ వచ్చారు. ఈ సందర్భంగా విలేకరులతో హీరోయిన్ సాహితి దాసరి మాట్లాడుతూ నటుడు శివాజీ మహిళలపై మాట్లాడిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. మహిళలు ఎలాంటి వస్త్రాలు ధరించాలో మహిళలకు పూర్తిగా అవగాహన ఉందని దీనిపై శివాజీ ప్రత్యేకంగా ఎవర్ని ఉద్దేశించి మాట్లాడిన అవసరం లేదని ఆమె అన్నారు. ఒకరు బాగున్నారు అని చెప్పడానికి ఇంకొకరిని తక్కువ చేయాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. మహిళలు ఇలాగే ఉండాలని నిర్ణయించడానికి ఆయనకు ఉన్న అర్హత ఏమిటని ప్రశ్నించారు. ఎవరికి నచ్చినట్టు వారు ఉండటం స్వేచ్ఛకు చిహ్నం అని అన్నారు. శివాజీ మాటలు మహిళల స్వేచ్ఛకు భంగం కలిగిస్తుందని అన్నారు. సినీ రంగంలో వస్త్రధారణ కు చాలా ప్రాధాన్యత ఉందన్నారు. సినిమా నటన లో వివిధ రకాల వస్త్రాలతో ప్రేక్షకులను అలరించాల్సి వస్తుందని దానిపై నెగిటివ్ కామెంట్స్ తో శివాజీ మాట్లాడారని అన్నారు. ఆయన మాటలతో హీరోయిన్ సాహితీ విభేదించారు. శివాజీ, అనసూయ కు జరుగుతున్న మాటల యుద్ధంలో హీరోయిన్ సాహితి అనసూయ కి మద్దతు ఇచ్చారు. ఈ హీరోయిన్ గతంలో అనేక సినిమాలలో కీలక పాత్రను పోషించింది. పోలిమేర 1, పొలిమేర 2 తన నటనతో సినిమా ప్రేక్షకులకు దగ్గరయ్యారని త్రిముఖ సినిమాలో మరింతగా హీరోయిన్ సాహితి పాత్ర ఎంటర్టైన్మెంట్ ఇస్తుందని ఆమె అన్నారు.

## జాతీయ స్థాయి క్రీడలను మచిలీపట్నంలో నిర్వహించేలా సదుపాయాలు కల్పిస్తాం

### బందరును క్రీడా కేంద్రంగా మారుస్తాం...... మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం డిసెంబరు 27: (వార్తా ప్రభ ప్రతినిధి)** నేషనల్ కాలేజీలో బందరు ఓల్డ్ క్రికెటర్స్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ 2025 ప్రారంభోత్సవంలో మంత్రి మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. కృష్ణా జిల్లాను క్రీడలకు కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నేషనల్ కాలేజీ మైదానంలో బందరు ఓల్డ్ క్రికెటర్స్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ 2025ను ప్రారంభించారు. గత 13 సంవత్సరాలుగా టోర్నీ నిర్వహించడం అభినందనీయం. మసులా బీచ్ ఫెస్టివల్లో నేషనల్ బీచ్ వాలీ బాల్ పోటీల్లో దేశ విదేశాల నుండి క్రీడాకారులు వచ్చారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కృష్ణ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రౌండ్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. అంబటి రాయుడు ఆధ్వర్యంలో ఏపీలో ఒక క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేయబోతున్నాం. మచిలీపట్నంలో క్రికెట్ అభివృద్ధికి ప్రత్యేకమైన కమిటీ ఏర్పాటు చేస్తాం. స్థానికంగా పిల్లలకు సరైన గ్రౌండ్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వీలైనంత త్వరగా మచిలీపట్నం క్రికెట్ అసోసియేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది అన్నారు. జాతీయ స్థాయిలో క్రికెటర్లు వచ్చేలా బందరులో సదుపాయాలు కల్పిస్తామన్నారు. మసులా స్పోర్ట్స్ కౌన్సిల్ ఏర్పాటు చేసి క్రీడలను ప్రోత్సహిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, ఏఎంసి చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్, లంకె నారాయణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ త్రిఫ్ట్ క్రెడిట్ కో - ఆపరేటివ్ సొసైటీ డైరీ ఆవిష్కరణ



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 27 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఏపీఎస్ ఆర్టీసీ త్రిఫ్ట్, క్రెడిట్ కో - ఆపరేటివ్ సొసైటీ - 2026 నూతన సంవత్సర డైరీని ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ ఎ.వేణు శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీసీఎస్ ఎంసీ మెంబర్ ఎన్.అనంత రాములు, ఆఫీసు సీనియర్ అసిస్టెంట్ సిహెచ్.సాంబశివరావు, సూపరింటెండెంట్ ఇన్ చార్జి మాలిక్, ఆఫీస్ అసిస్టెంట్ రామారావు, డిపో అధ్యక్షుడు బి.వి.ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ బి.ఎన్.రావు, ఎం.సిహెచ్.ఆంజనేయులు, ఏడీసీ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.


**అనంతరాములుకు సత్కారం** ఆర్టీసీ డిపోలో 38 సంవత్సరాల పాటు కండక్టర్ గా, ఏడీసీగా పనిచేసే 20 సంవత్సరాలు కో-ఆపరేటివ్ సొసైటీ ప్రతినిధిగా, బోర్డు మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికై ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ గా విజయవాడ పీఎన్ బీఎస్ కు బదిలీపై వెళ్తున్న నల్లమోతు అనంత రాములును ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ ఎ.వేణు సత్కరించారు. ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ సిహెచ్.సాంబశివరావు, సూపరింటెండెంట్ పి.వి.రావు, సీనియర్ అసిస్టెంట్ మాలిక్, జూనియర్ అసిస్టెంట్ సత్యవతి, ప్రేమ్ కుమార్ కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఎన్.ఎస్.ఎస్. బృందం,ఉపాధ్యాయులు

**నూజివీడు: డిసెంబరు 27: (వార్తా ప్రభ ప్రతినిధి)** నూజివీడు ట్రిపుల్ ఐటీ ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంప్ 6వ రోజుకు చేరింది. యనమదల లో యూనిట్ 9 ప్రోగ్రామ్ ఆఫీసర్ ఈ. శేషుకుమార్ ఆధ్వర్యంలో పాఠశాల గార్డెన్ లో ప్రారంభం చేసిన క్యాంపులో “మొక్కలు నాటడం” అన్న కార్యక్రమాన్ని ఎన్ ఎస్ ఎస్ బ ృందం, పాఠశాల ఉపాధ్యాయులు కలిసి విజయవంతగా పూర్తి చేసారు. తదుపరి అదే పాఠశాల విద్యార్థులందరికీ కొన్ని ఆటల పోటీలను నిర్వహించి విజయతలగా నిలిచిన వారికి ఉపయోగ పడే వస్తువులను బహుమతులు యూనిట్-9 ప్రోగ్రామ్ ఆఫీసర్, హెడ్మాస్టర్ చేతుల మీదగా అందించడం జరిగింది. అలాగే 10వ తరగతి విద్యార్థులందరికీ యూనిట్-9 తరుపున ఎగ్జామ్ కిట్ మరియు పాఠశాల కి దేశ నాయకుల పటాలను అందిచడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ హెడ్మాస్టర్ వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## బీచ్ లో పడి ఓ వ్యక్తి మృతి.



**మచిలీపట్నం డిసెంబరు 27: (వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం మంగినపూడి బీచ్ కు చొక్కా శివ (35) అనే వ్యక్తి గురువారం రాత్రి వేటకు సముద్రంలో పడి మృతి మృతి చెంది ఉంటాడని కుటుంబ సభ్యుల తెలిపారు. మృతుడుకు ఫిట్స్ వ్యాధి ఉందని స్థానికులు అన్నారు. మృతుడు స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా ఉప్పాడ ప్రాంతమని, జీవన భృతి వేట కోసం మచిలీపట్నం మంగినపూడి ఫిషర్ మాన్ కాలనీ లో ఉంటున్నాడని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. అనుమానాధాస్పత మృతి కింద కేసు నమోదు చేసి విచారిస్తున్న రూరల్ పోలీసులు.

## త్రిముఖ సినీ చిత్ర యూనిట్ మచిలీపట్నంలో సందడి.



**మచిలీపట్నం డిసెంబరు 27: (వార్తా ప్రభ ప్రతినిధి)** త్రీముఖ సినీ చిత్ర యూనిట్ మచిలీపట్నంలో వరం సెంట్రల్ మాల్ నందు శనివారం సందడి చేశారు. జనవరి 2 న చిత్రం రిలీజ్ సందర్భంగా రాష్ట్రమంతా త్రిముక చిత్రం ప్రమోషన్ చేస్తున్నామని చిత్ర యూనిట్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్రం యూనిట్ మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హీరో యోగేష్ మాట్లాడుతూ బందరు తన స్వగ్రామం అని అన్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథాంశంగా కొనసాగుతున్న చిత్రం అన్ని అంశాలు తో ప్రేక్షకుల ముందుకు వస్తుందన్నారు.సన్నీ లియోన్ ,షకలక శంకర్, జెమిని సురేష్ సినీ ప్రముఖులు ఈ చిత్రంలో నటించారన్నారు. 5 భాషలలో ఈ సినిమా రిలీజ్ కు సిద్ధంగా ఉందన్నారు. ప్రేక్షకులు త్రిముఖ సినిమాను ఆదరించాలని కోరారు.డేబ్యూ సినిమాతో మచిలీపట్నంకు యోగేష్ ప్రేక్షకులను అలరించనున్నారు.

## విద్యార్థులు పోటీ తత్వం పెంచుకోవాలి

### ఆక్స్ఫర్డ్ స్కూల్ వార్షిక క్రీడా పోటీలు ప్రారంభించిన చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు




**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 26(వార్తా ప్రభ ప్రతినిధి):** విద్యార్థులు పోటీ తత్వం పెంచుకోవాలని,పాఠశాలలో పిల్లలకు విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు కొండపల్లి పురపాలక చైర్మన్ మరియు ఎన్టీఆర్ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు. శనివారం నాడు స్థానిక గుంటూరు ఆక్స్ఫర్డ్ పాఠశాల వార్షికోత్సవ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిట్టిబాబు హాజరయ్యారు.జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో పిల్లలలో మానసిక,శారీరక ఎదుగుదల ఉంటుందని, పాఠశాలలలో పిల్లలపై ఒత్తిడి నిర్మూలనకు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. క్రీడలలో గెలుపు ఓటములు సాధ్యమని, ప్రతి ఒక్కరు పాల్గొని పోటీ తత్వం పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ఆక్స్ఫర్డ్ స్కూల్ ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఇవ్వాలని ఆకాంక్షించారు.పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల రీజినల్ ఇన్చార్జి యలమందరావు మాట్లాడుతూ చదువుతో పాటు ఆటలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చేందుకు ప్రోత్సహిస్తున్న స్కూల్ యాజమాన్యం కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం శాఖ స్కూల్ ప్రిన్సిపల్ శిరీష,భవానీపురం శాఖ స్కూల్ ప్రిన్సిపల్ రమ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చాదర్ ను సమర్పించిన మాజి మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్సి ఎండి రుహుల్లా

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అజ్మీర్ లోని ఖాజా గరీబున్ నవాజ్ గంధం మహొత్సవాల సందర్భంగా స్థానిక ప్రకాశం బ్యారేజ్ సమీపంలో గల హజరత్ సయ్యద్ అలీ హుస్సేన్ షా ఖాదరి బాబా దర్బార్ నందు నజీర్ %ఁ% ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు, అన్నదానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజి మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్సి ఎండి రుహుల్లా ముఖ్య అతిధిగా పాల్గొని చాదర్ ను సమర్పించారు, ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థన నిర్వహించి వారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో 38వ డివిజన్ కార్పొరేటర్ షేక్ రెహమత్తున్నిసా, 41వ డివిజన్ కార్పొరేటర్ ఎండి ఇర్ఫాన్, రాష్ట్ర వైసిపి నాయకులు షేక్ హయ్యత్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## రీ సర్వే ప్రక్రియకు రైతులు సంపూర్ణ సహకారం అందించండి.

**-తహశీల్దార్ అబ్దుల్ దరియ**

**చంద్రగూడెం గ్రామంలో 4వ విడత రీ సర్వే ప్రక్రియపై గ్రామ సభ**



**మైలవరం డిసెంబరు 27: (వార్తా ప్రభ ప్రతినిధి):**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రీ-సర్వే ప్రక్రియకు రైతులు సంపూర్ణ సహకారం అందించాలని స్థానిక తహశీల్దార్ అబ్దుల్ దరియ కోరారు. మండలం లోని చంద్రగూడెం గ్రామంలో 4వ విడత రీ సర్వే ప్రక్రియపై శనివారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందరరేగా తహశీల్దార్ అబ్దుల్ దరియ మాట్లాడుతూ 4వ విడత "ఆంధ్ర ప్రదేశ్ రీ-సర్వే ప్రాజెక్ట్" క్రింది ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ డివిజన్, మైలవరం మండలం పరిధిలోని పొందుగల, చంద్రగూడెం మరియు వెల్వడం గ్రామాలు ఎంపిక చేయబడ్డాయని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ అమలులో భాగంగా, పొందుగల, చంద్రగూడెం నందు 27 డిసెంబర్ 2025 వెల్వడం గ్రామములో 29 డిసెంబర్ 2025 తేదీలలో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం 02 జనవరి 2026 తేదీ నుంచి పొందుగల, చంద్రగూడెం మరియు వెల్వడం గ్రామములలో రీ-సర్వే కార్యక్రమము అధికారికంగా ప్రారంభించ డం జరుగుతుందని రైతులకు తెలియజేశారు. చంద్రగూడెం, పొందుగల, వెల్వడం గ్రామాల రైతులు మరియు భూ హక్కుదారులు ప్రభుత్వం చేపట్టిన ఈ ఆంధ్ర ప్రదేశ్ రీ-సర్వే ప్రాజెక్ట్ లో భాగస్వాములై, తమ తమ వ్యవసాయ భూము లకు సంబంధించి సర్వే నిర్వహించు సమయంలో అందుబాటులో ఉండి, అవసరమైన పత్రాలు సమర్పించి రీ-సర్వే ప్రక్రియకు సహకారం అందించాల్సిందిగా తహశీల్దార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ది.చంద్రగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ మోర్ల వెంకట రోశాలు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య, రెవిన్యూ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త పాడి మోసిన మల్లేశ్వరం సర్పంచ్ చెన్ను శ్రీనివాస్



**పెడన డిసెంబరు 27: (వార్తా ప్రభ ప్రతినిధి)** బంటుమిల్లి మండలం మల్లేశ్వరం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త వీరమల్లు కార్తీక్ రోడ్డు ప్రమాదంలో మ ృతిచెందాడు. మ ృతునికి ఇంకా వివాహము కాలేదు. శనివారం నాడు గ్రామంలో జరిగిన అంత్యక్రియలు లో సర్పంచ్ చెన్ను శ్రీనివాస్ పాల్గొనడమే కాకుండా పాడే మోసారు. పార్టీ పరంగా అందవలసిన ప్రయోజనాలను మంజూరు చేయిస్తానని సర్పంచి అన్నారు.

## సుదూరంగా టెట్ పరీక్షా కేంద్రాల కేటాయింపు

**ఇబ్బంది పడుతున్న అభ్యర్థులు.**

**ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ ఇవ్వాలి - టిఎస్ యుటిఎఫ్.**

**హైదరాబాద్ , డిసెంబరు 27: (వార్తా ప్రభ ప్రతినిధి)** జనవరి 3 నుండి 20 వరకు జరగనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష( టెట్) కేంద్రాలను సుదూరంగా కేటాయించారు. పరీక్షార్థులు 2 నుండి 3 వందల కిలోమీటర్ల దూరంలో పరీక్షా కేంద్రాలకు హాజరు కావాల్సి వస్తోంది. ఉదాహరణకు నిర్మల్ నుండి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం నుండి హైదరాబాద్, హైదరాబాద్ నుండి ఖమ్మం కేటాయించారు. ఏ ప్రాతిపదికన పరీక్షా కేంద్రాలు కెటాయించారో తెలియదు. కానీ అభ్యర్థులు మాత్రం ఇబ్బంది పడుతున్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్వీసులో ఉన్న సీనియర్ టీచర్లు రెండేళ్ళలో టెట్ పాస్ కావలసి ఉన్నందున ఈ సారి పెద్ద సంఖ్యలో పరీక్ష రాయడానికి దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ మౌలిక నిబంధనలు 9(6) సబ్ క్లాజ్ బి(3) ప్రకారం శాఖాపరమైన పరీక్షలకు హాజరయ్యే ఉద్యోగులకు పరీక్ష మరియు ప్రయాణ కాలాన్ని ఆన్ డ్యూటీ గా పరిగణిస్తారు. కనుక టెట్ రాసే ఉపాధ్యాయులకు కూడా పరీక్ష మరియు ప్రయాణ సమయాన్ని ఆన్ డ్యూటీగా మంజూరు చేయాలని టిఎస్ యుటిఎఫ్ కోరింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కు వినతిపత్రం ఇచ్చినట్లు టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చావ రవి, ఎ వెంకట్ తెలిపారు.

## రేణుక నగర్‌లో మ్యాన్‌హోల్ స్టిల్ట్ తో అవ్యవస్థలు

**పట్టించుకోని అధికారులు**

**నేరెడ్ మెట్, డిసెంబరు 27: (వార్తా ప్రభ ప్రతినిధి)**మౌలాలి సర్కిల్ పరిధిలోని కాకతీయ నగర్ డివిజన్ రేణుక నగర్‌లో మ్యాన్‌హోల్ శుభ్రపరిచిన అనంతరం వేసిన స్టిల్ట్‌ను వాటర్ వర్క్స్ సిబ్బంది తొలగించకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నెల రోజులుగా ఈ విషయమై స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించడం లేదని స్థానిక నాయకుడు ప్రభాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మ్యాన్‌హోల్ శుభ్రపరిచిన తర్వాత తీసిన చెత్తను రోడ్డుపైనే వదిలేయడంతో వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని తెలిపారు. అలాగే నిల్వగా ఉన్న మురుగు కారణంగా దోమలు పెరిగి, పరిసర ప్రాంతాల ప్రజలు పలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, మంత్రి సుభాష్ ను కలిసిన కోనసీమ జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులు

**పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేద్దాం- మంత్రి సుభాష్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా**





**విశాఖపట్టణం, డిసెంబరు 27: (వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిశారు. కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా గుత్తుల సాయి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గంధం పల్లంరాజు లను పార్టీ అధిష్టానం నియమించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం విశాఖపట్నంలో ఇరువురు మంత్రి సుభాష్ ను, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు లను గౌరవపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చాలు అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. తమపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, మంత్రి సుభాష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావులకు నూతన సారధులు గుత్తుల సాయి, గంధం పల్లం రాజు లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, జిల్లాలోని అన్ని క్యాడర్ నాయకులను సమన్వయం చేసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి సుభాష్, పల్లా శ్రీనివాసరావులు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ప్రారంభమైన ట్రిపుల్ ఐటీ ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంపులు

**నూజివీడు: డిసెంబరు 27: (వార్తా ప్రభ ప్రతినిధి)**నూజివీడు మండలం బోరవంచ గ్రామంలో శనివారం ఉదయం ఎన్ఎస్ఎస్ యూనిట్-1 స్పెషల్ క్యాంపుని ప్రోగ్రామ్ ఆఫీసర్ బి. లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కుంటం ఉదయ్ రాజు, పంచాయితీ కార్యదర్శి ప్రత్తిపాటి శ్యామ్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ పీవీ లక్ష్మణరావు విజయవంతంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామసచివాలయంలో మొక్కలు నాటి, పరిసరాలను శుభ్ర పరిచి, గ్రామస్తులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. మధ్యాహ్న భోజనం అనంతరం గ్రామంలో సర్వే కార్యక్రమం చేపట్టి, స్థానికుల సమస్యలు, అవసరాలను గుర్తించి నమోదు చేయడం ద్వారా గ్రామాభివ ృద్ధికి తమ వంతు సహకారం అందించారు. రావిచర్ల గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్-3 ప్రత్యేక శిబిరం ఘనంగా ప్రారంభమైంది. గ్రామ సచివాలయంలో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏ.ఓ. లక్ష్మణ్ రావు, ప్రోగ్రాం ఆఫీసర్ సత్యదేవ్, గ్రామ సర్పంచ్ కాపా శ్రీనివాసరావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. లక్ష్మణ్ రావు, పంచాయతీ సెక్రటరీ అశోక్, ఫీల్డ్ టెక్నికల్ కో-ఆర్డినేటర్ శ్యామల రావు, విఆర్ఓ చందు, తదితర గ్రామాధికారులు హాజరయ్యారు. వారు తమ ప్రసంగాల్లో ఎన్ ఎస్ ఎస్ సేవా భావన ప్రాధాన్యతను, యువత సమాజం పట్ల తీసుకోవాల్సిన బాధ్యతను వివరించారు. అనంతరం ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు రావిచర్ల జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించి, స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్న భోజనం అనంతరం విద్యార్థులతో పరస్పర సంభాషణ కార్యక్రమం నిర్వహించి, ఉన్నత విద్య



అవకాశాలు, కెరీర్ మార్గాలు, భవిష్యత్ లక్ష్యాలపై అవగాహన కల్పించారు. ఈ ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరాల ద్వారా శుభ్రతపై అవగాహన, విద్య ప్రాధాన్యత, కళాశాల-గ్రామం మధ్య అనుబంధం మరింత బలపడిందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. యువత ముందుకు వస్తే గ్రామాలు ముందుకు సాగుతాయని ఈ కార్యక్రమాలు మరోసారి నిరూపించాయి. ఈ కార్యక్రమాలను పరిశీలించిన నూజివీడు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ డా. అమరేంద్ర కుమార్ సాంద్ర, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి లక్ష్మణ్ రావు, డీన్ అకడమిక్స్ డా. సాధు చిరంజీవి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మరియు వాలంటీర్లను హ ృదయపూర్వకంగా అభినందిస్తూ, గ్రామాభివ ృద్ధి మరియు సామాజిక మార్పులో ఎన్ ఎస్ ఎస్ పాత్ర అత్యంత కీలకమని ప్రశంసించారు. "సేవే నిజమైన విద్య"అనే భావనకు ఈ ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరాలు నిలువెత్తు నిదర్శనంగా నిలిచాయి.

## అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు- ఎమ్మెల్యే రోషన్







**ఏలూరు, డిసెంబరు 27: (వార్తా ప్రభ ప్రతినిధి)** లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామంలో అనన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సరం 2026 కు స్వాగతం వేడుకలకు చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ కుటుంబ సమేతంగా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల యాజమాన్యం శాసనసభ్యుల వారి దంపతులకు,చిన్నారులకు,ఘనంగా స్వాగతం పలికారు, ఆ తర్వాత అనన్య విద్యాసంస్థల విద్యార్థులచే ప్రదర్శింపబడిన సాంస్క ృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి, ఆ విద్యార్థులతో స్వతంత్ర సమరయోధుల వేషధారణలతో, జానపద న ృత్యాలతో ఆలోచింపజేసే కోలాట భజనతో చేసిన న ృత్యాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి ఆ తర్వాత శాసనసభ్యుల వారిని మేడం విజయ ని పిల్లలు మ్యాగ్నస్ సొంగా, మార్వల్ సొంగా లను మరియు కూటమి నాయకులను వేదికపై కి ఆహ్వానించి వారితో చిరు సందేశాలు అందించారు ఆ తర్వాత మేడం విజయ , చిన్నారులు విద్యార్థులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు అటుపై శాసనసభ్యులు మాట్లాడుతూ.... విద్యార్థులందరికీ ఉపాధ్యాయులకూ, ఉపాధ్యాయతర సిబ్బందికి మరియు కూటమి నాయకులకు కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము, అలాగే విద్యార్థులు ఇప్పటినుంచే వారి యొక్క గోల్ డిసైడ్ చేసుకోవాలని, ఒక పొడుపు కథ ద్వారా వివరించారు, ఉపాధ్యాయులు కూడా విద్యార్థులలో వారిని వారి లక్ష్య దిశగా ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు, హైటెక్ ఆలోచనలతో సాంకేతిక నైపుణ్యతతో రాష్ట్రాన్ని అభివ ృద్ధి పదంలో ముందుకు ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి అలాగే మంచి ఆలోచనలతో ముఖ్యమంత్రి కి చేదోడు వాదోడు గా ఉంటూ సహకారం అందిస్తున్న ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కి విద్యా వ్యవస్థకు మహర్దశ తీసుకురావడానికి విద్యాశాఖ మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ గారు ఎంతగానో శ్రమించారు వారికీ క ృతజ్ఞతలు తెలియజేస్తున్నాను, ఇప్పుడు ప్రతి విద్యార్థి హైటెక్ విద్యార్థిగా తయారవుతున్నాడు,అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ జనరల్ కు ఉండేటువంటి తేడాను చక్కగా వివరించారు ఆ తర్వాత నూతన సంవత్సర కేకులు కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ఆపై విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు అనన్య విద్యాసంస్థల యాజమాన్యం వారు శాసనసభ్యుల వారి దంపతులకు ఘన సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో అనన్య విద్యాసంస్థల యాజమాన్యం ఉపాధ్యాయులు ఉపాధ్యాయ తర సిబ్బంది విద్యార్థులు కూటమి నాయకులు కార్యకర్తలు యువత పాల్గొన్నారు.

## గోపికా గీతం (తిరుప్పావై)



ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం

పాశురం - 13

"పుళ్ళిన్ వాయ్ కీణ్డానై పొల్లావరక్కనై
క్కిళ్ళి క్కళైందానై క్కీర్తిమై పాడిప్పోయ్
పిళ్ళైగళెల్లారుమ్ పావైక్కళమ్ బుక్కార్
వెళ్ళి యెళున్దు వియాళ ముఱఙ్గిత్తు
పుళ్ళుమ్ శిలుంబినకాణ్, పోదరిక్కణ్ణినాయ్
కుళ్ళక్కుళిరక్కుడైన్దు నీరాడాదే
పళ్ళిక్కి డత్తియోపావాయ్ ! నీ నన్నాళాల్
కళ్ళమ్ తవిర్ న్దు కలన్దేలో రెమ్బావాయ్."

వివరణ: కృష్ణ రాముల వీరత్వం - కపట నిద్ర

ఈ పాశురంలో ఆండాళ్ గోదాదేవి, తామర పూల వంటి అందమైన కన్నులు కలిగిన ఒక గొల్ల భామను నిద్ర లేపుతున్నారు. ఈమె కృష్ణుని ఎడబాటును భరించలేక, కళ్ళలో నీరు నింపుకుని పడుకుని ఉంది. ఆమెను ఓదార్చుతూ, ఉత్సాహపరుస్తూ గోపికలు ఇలా అంటున్నారు:

**1. బకాసుర - రావణ సంహారం:**"ఓ చెలీ! పక్షి రూపంలో వచ్చిన బకాసురుని ముక్కును చీల్చి సంహరించిన కృష్ణావతార లీలనూ... సీతమ్మను అపహరించిన దుష్టుడైన రావణాసురుని పది తలలను తుంచి, కలుపు మొక్కను పీకినట్లుగా (కిళ్ళి క్కళైందానై) నాశనం చేసిన రామావతార వైభవాన్ని... మేమందరం కీర్తిస్తూ స్నానానికి వెళుతున్నాము. ఆ వీరగాథలు వింటూ కూడా నువ్వు ఇంకా పడుకునే ఉన్నావా?"

**2. ఉదయించిన శుక్రుడు - అస్తమించిన గురుడు:**"తెల్లవారింది అనడానికి సాక్ష్యాలు చూడు! ఆకాశంలో శుక్రుడు (వెళ్ళి) ప్రకాశవంతంగా ఉదయించాడు. బృహస్పతి (వియాళం) అస్తమించాడు. పక్షులు కూడా ఆహారం కోసం గూళ్లు వదిలి కిలకిలారావాలు చేస్తున్నాయి. ప్రకృతి అంతా మెలకువతో ఉదయాన్ని ఆహ్వానిస్తోంది."

**3. కపటం వద్దు - కలయిక ముద్దు:**"ఓ పద్మ నయనాలా (పోదరిక్కణ్ణినాయ్)! ఈ శుభ దినాన (నన్నాళాల్), ఆ చల్లని నీటిలో మునిగి (కుళ్ళ క్కుళిర), కృష్ణానుభవం పొందకుండా, మంచంపై పడుకోవడం తగదు. నీవు లోపల కృష్ణుని ధ్యానిస్తూ, పైకి నిద్రపోతున్నట్లు నటించడం (కళ్ళమ్) వద్దు. ఆ దాపరికం, ఏకాంతం విడిచిపెట్టి, మాతో కలిసి రా. మనమందరం గోష్ఠిగా (సమూహంగా) ఆ స్వామిని సేవిద్దాం."

**సందేశం - సామూహిక భక్తి** ఈ పాశురం మనకు ముఖ్యమైన ఆధ్యాత్మిక సత్యాలను బోధిస్తుంది:

ప్రకృతిలో దైవత్వం: గ్రహాల గమనం, పక్షుల కూతలు అన్నీ మనల్ని భగవంతుని సేవకు సిద్ధం చేసే సంకేతాలే. ప్రకృతి పిలుపును మనం ఆధ్యాత్మికతకు పునాదిగా చేసుకోవాలి.

**రామకృష్ణ తత్వం:** ఆండాళ్ ఇక్కడ రాముని, కృష్ణుని వేరుగా చూడలేదు. ఇద్దరూ దుష్టశిక్షణ, శిష్టరక్షణ చేసిన మహావీరులే. వారి నామస్మరణ పాపాలను పోగొడుతుంది.

అహంకార విడనాడటం: "కళ్ళమ్ తవిర్ న్దు" అంటే మనసులోని కల్మషాన్ని, కపటాన్ని, "నేను ఒక్కడినే అనుభవించాలి" అనే స్వార్థాన్ని వదిలిపెట్టడం. అందరితో కలిసి పంచుకోవడమే నిజమైన భక్తి.

**పిలుపు:**"ఓ గొల్ల గోపికలారా! ఇంకా ఆలస్యం చేయకండి. ఆ చల్లని నీటిలో మునిగి, కృష్ణ నామస్మరణతో మనసును పవిత్రం చేసుకుందాం. రండి, ఆ పరమానందాన్ని అందరం కలిసి పంచుకుందాం!"

**ఆండాళ్ తిరువడిగలే శరణం**

**రచయిత: వై.ఎస్. యాదవ్,**
**చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

## అన్నదానం కు 10 వేల 116/ విరాళం



**పెనుగంచిప్రోలు, డిశంబర్ 27( వార్త ప్రభ )** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగు అన్నదానం కు బాపట్ల జిల్లా గురువు పాలెం గ్రామం వాస్తవ్యులు బండారు విజయ్ కృష్ణ కుమారుడు ఆశిష్ రామ్ శ్రీ తిరుపతమ్మ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు 10,116 రూపాయలు విరాళము ఆలయ ఏ ఈ ఓ జంగం శ్రీనివాసర రావు, ఇన్స్పెక్టర్ శషికుమార్ కు శనివారం అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అంద చేశారు.

## జీవో 252తో జర్నలిస్టుల హక్కుల హరణసవరణ కోరుతూ మేడ్చల్ జర్నలిస్టుల నిరసన

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27: (వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజలకు-ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల హక్కులను కాలరాసే జీవో నెం.252ను తక్షణమే సవరించాలని టీయూడబ్ల్యూజే (హెచ్%--%143) మేడ్చల్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ జర్నలిస్టు ఫోరం, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జిల్లా జర్నలిస్టులు భారీగా తరలివచ్చి ధర్నా నిర్వహించారు. ఈ సందరరేగా టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బొమ్మ అమరేందర్, జిల్లా కార్యదర్శులు ఉద్దండ వెంకట్, కోల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, అక్రిడిటేషన్ కార్డులకు కోత విధించే జీవో 252 జర్నలిస్టుల హక్కులు, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందన్నారు. లోపభూయిష్టమైన ఈ జీవో వల్ల మేడ్చల్ జిల్లా పరిధిలోని నియోజకవర్గ కేంద్రాలు, లక్ష జనాభా దాటిన పట్టణాల్లో అనేకమంది జర్నలిస్టులు అక్రిడిటేషన్లు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు నిలిచిపోయే పరిస్థితి ఉందన్నారు. గతంలో అమలులో ఉన్న జీవో 239ను యథావిధిగా కొనసాగించాలని, రెండు కార్డుల విధానానికి స్వస్తి పలకాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా జర్నలిస్టులకు సంబంధించిన సంక్షేమ పథకాలు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. జర్నలిస్టులకు అందించాల్సిన ఆర్టీసీ బస్ పాస్‌కు సంబంధించిన స్పష్టమైన మార్గదర్శకాలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కోరారు

## బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ పై అవగాహన..

### -11వ అదనపు జిల్లా జడ్జి సుబ్రహ్మణ్యం




**పెదపారుపూడి,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి సూచనల ప్రకారం శనివారం రోజున మండల ఛైర్మన్ న్యాయ సేవాధికార కమిటీ, గుడివాడ వారి సౌజన్యంతో 11వ అదనపు జిల్లా జడ్జి శ్రీయుత జి. సుబ్రహ్మణ్యం గారు మండల పరిషత్ కార్యాలయము నందు జరిగిన బాల్య వివాహరహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సదరు కార్యక్రమంలో బాల్య వివాహ నిర్మూలన, పోక్సో చట్టం, జువెనైల్ జస్టిస్ యాక్ట్, గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం గురించి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించడం గురించి అంగనవాడి టీచర్లు సూపర్వైజర్లు వెలుగు డిపార్ట్మెంట్ వారికి అవగాహన కల్పించడం జరిగినది. సదరు కార్యక్రమములో పెదపారుపూడి మండల రెవెన్యూ అధికారి, సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై), పెదపారుపూడి మరియు వెలుగు డిపార్ట్మెంట్ సూపర్ వైజర్, మండల అంగనవాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రం పచ్చగా ఉంది : మంత్రి కొల్లు రవీంద్ర





**కృత్తివెన్ను,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** పెడన అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తాను గ్రామాల అభ్యున్నతి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. కూటమి పాలనలో పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం చొరంపూడి గ్రామంలో 109.54 లక్షల నిధులతో సచివాలయం, రైతుసేవా కేంద్రం సి సి రోడ్లు, మరియు వాటర్ పైపులైన్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనులు, భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర తో కలసి ప్రారంభించిన పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ నీతికి నిజాయితీకి నిలువెత్తిన మనిషి ముందుచూపు ఉన్న మన రాష్ట్రానికి దేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో అవసరం ఉంది. ప్రతి నిత్యం ప్రజల బాగు కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి పనిచేస్తున్నారు అదేవిధంగా గ్రామాల అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకరిస్తున్నరు ఇచ్చిన మాట ప్రకారంగా కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవడం జరిగింది. విద్యాభివృద్ధే సమాజ, రాష్ట్ర అభివృద్ధికి పునాది అని నమ్మి నారా లోకేష్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారు మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు, పాఠశాలల అభివృద్ధి, కేజీబీవీల్లో నాణ్యమైన వసతి–ఆహారం అందించడం వంటి చర్యలు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఫ్లైఓవర్ పై ఏర్పడ్డ గుంతను శాశ్వత పరిష్కారం చూపిన ఏ పీ ఆర్ డి సి డైరెక్టర్ గరికిపాటి శివశంకర్



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** పెడన నుండి తిరువూరు వరకు ఎన్ హెచ్ 216 హెచ్ హనుమాన్ జంక్షన్ నూజివీడు రోడ్ రైల్వే ఫ్లైఓవర్ పై ఏర్పడ్డ గుంతను శాశ్వత పరిష్కారం చేస్తానని మాట ఇచ్చిన ప్రకారం దగ్గరుండి పని పూర్తి చేయించిన గన్నవరం నియోజకవర్గ జనసేన నాయకులు , ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గరికిపాటి శివ శంకర్ ఎన్ హెచ్ డిఈ సత్యనారాయణ రావు పర్యవేక్షణలో రైల్వే బ్రిడ్జి పై ప్రమాదకరంగా ఏర్పడిన గుంత జాయింట్స్ లో కొత్త ఐరన్ చానల్స్ తో మరమ్మత్తులు చేసి కాంక్రీట్ తో వర్క్ పూర్తి చేశారు.

## ప్రమాదకరంగా మారిన గుంతను పూర్తి స్థాయి పని చేయించిన గరికపాటి శివ శంకర్



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** పెడన నుండి తిరువూరు వరకు వెళ్ళే జాతీయ రహదారి 216 హనుమాన్ జంక్షన్ నూజివీడు రోడ్ లో రైల్వే ఫ్లైఓవర్ పై ఏర్పడ్డ గుంతను శాశ్వత పరిష్కారం చేస్తానని మాట ఇచ్చిన ప్రకారం శనివారం దగ్గరుండి పని పూర్తి చేయించిన గన్నవరం నియోజకవర్గ జనసేన నాయకులు,ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గరికిపాటి శివ శంకర్ జాతీయ రహదారుల డి.ఈ, సత్యనారాయణ రావు పర్యవేక్షణలో రైల్వే బ్రిడ్జి పై ప్రమాదకరంగా ఏర్పడిన గుంతలో జాయింట్స్ లో కొత్త ఐరన్ చానల్స్ తో మరమ్మత్తులు చేసి కాంక్రీట్ తో వర్క్ పూర్తి స్థాయిలో పని చేశారు. ఈ సందర్భంగా పలువురు గరికపాటి శివ శంకర్ ను అభినందించారు.

## ప్రజావేదిక ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ -ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** ప్రజా సమస్యలు సత్వరం పరిష్కారం అయ్యేలా కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో గుడివాడ పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు సమస్యలను ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకొచ్చారు. న్యూ ఇందిరా నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య, పిన్నమనేని నగర్ లో వాటర్ పైప్ లైన్ సమస్యపై స్థానికులు ఇచ్చిన అర్జీల మేరకు మున్సిపల్ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము సమస్య పరిష్కార చర్యలు సూచించారు. పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకొచ్చి అర్జీలను అందజేశారు. ప్రతి అర్జీను పి.జి.ఆర్.ఎస్ లో నమోదు చేసి సత్వర పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని తనను కలిసిన వారికి ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. ప్రజా వేదిక కార్యాలయంలో, ప్రజలు అందించే సమస్యలు పరిష్కారం అయ్యేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. గుడివాడ అభివృద్ధి, ప్రజా సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని సందర్భంగా ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎం.ఈ. ప్రసాద్, తాసిల్దార్ కుమార్, మున్సిపల్ డి.ఈ. కరుణ్ బాబు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టీడీపీ నాయకులు రెడ్డి అప్పారావు, సమ్మెట బ్రహ్మాజీ, మున్సిపల్ ఎ.ఈ. శ్రావణ్, ఆర్డబ్ల్యుసి ఎ.ఈ. కిస్మత్ రాణి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రాష్ట్ర స్థాయి సీనియర్ ఖో-ఖో పోటీలు

- హెూరా హెూరీగా జరిగిన ఫైనల్స్ ను ఆసక్తిగా తిలకించిన ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులు..

**మహిళలు, పురుషుల విభాగాల్లో విజేతలుగా నిలిచిన ప్రకాశం జిల్లా జట్లు..**





**డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** క్రీడాకారులకు ఏ ప్రభుత్వంలో లేని విధంగా కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఏపీ ఖో ఖో ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో మహిళలు పురుషుల విభాగంలో గత మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి సీనియర్ ఖో ఖో పోటీలు శుక్రవారం సాయంత్రం జయప్రదంగా ముగిశాయి. హెూరా హెూరీగా జరిగిన ఫైనల్స్ పోటీల్లో మహిళలు, పురుషులు ఇరు విభాగాల్లో ప్రకాశం జిల్లా జట్లు విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచాయి. ఫైనల్ పోటీలను ఎమ్మెల్యే రాము మరియు కూటమి నాయకులు ఆసక్తిగా తిలకించారు. పురుషుల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన ప్రకాశం, ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచిన విజయనగరం, విశాఖపట్నం జట్లకు.. మరియు మహిళల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన ప్రకాశం, ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచిన కృష్ణ, చిత్తూరు జిల్లాలో జట్లకు ఎమ్మెల్యే రాము కూటమి నాయకులు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాష్ట్ర క్రీడాకారులు ప్రతిభ చూపాలని సూచించారు. ఇదే స్ఫూర్తితో జనవరి 19 నుండి 23 వరకు గుడివాడలో నిర్వహించే అండర్ – 14 జాతీయ స్థాయి బాలికల కబడ్డీ పోటీలను జయప్రదం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, కోకో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మడకా ప్రసాద్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, సభ్యులు లక్ష్మి కృష్ణ వరప్రసాద్, లంకదాసరి ప్రసాదరావు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన రావు, మజ్జాడ నాగరాజు, గోకవరపు సునీల్, లింగం ప్రసాద్, నెరుసు చింతయ్య, వసంతవాడ దుర్గారావు, గుడివాడ జోన్స్, కంచర్ల సుధాకర్, నిమ్మగడ్డ సత్యసాయి, గోవాడ శివ, అట్లూరి స్వరూప్, వివిధ జిల్లాలకు చెందిన క్రీడాకారులు, కోచ్ లు, ఫెడరేషన్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ వస్తువుల అమ్మకాన్ని ప్రోత్సహించండి - భాజపా పట్టణాధ్యక్షుడు ఆర్.కె.



**గుడివాడ,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రతి ఇంట స్వదేశీ వస్తువులు వాడాలని తెలియపరుస్తూ ఇంటింటా బిజెపి కార్యక్రమం నిర్వహించిన గుడివాడ పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు... ఈ సందర్భంగా బిజెపి గుడివాడ పట్టణ అధ్యక్షులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ (ఆర్.కె.) మాట్లాడుతూ కృష్ణా జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాతినేని శ్రీరామ్ పిలుపుమేరకు ఇంటింటికి భారతీయ జనతా పార్టీ అనే కార్యక్రమం నిర్వహించామని తెలియజేశారు. మనదేశంలో తయారైన వస్తువుల్ని ప్రోత్సహించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతి ఇంట స్వదేశీ ఇంటి స్వదేశీ అనే పిలుపుతో ప్రజలకు వివరిస్తూ.. ఈ మధ్యకాలంలో సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు ఊరటనిస్తూ జిఎస్టి తగ్గించి తద్వారా ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చే విధంగా తీసుకున్నటువంటి నిర్ణయాలను ప్రజలకు వివరిస్తూ స్వదేశీ వస్తువులు చేయిద్దాం విదేశీ వస్తువులను వాడకాన్ని తగ్గిద్దాం అని వివరిస్తూ గుడివాడ పట్టణం లోని రహదారులలో పర్యటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ గాంధీ, జిల్లా నాయకులు కొత్త వెంకట చలపతిరావు, మేక శ్రీనివాసరావు, రాంబాబు, ఫణి మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలను ఆదుకుంటూ.. సేవామార్గంలో..

**గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్‌కు అవార్డుల పంట.. కార్యవర్గ సభ్యులకు వాకర్స్ మిత్రుల అభినందనలు..**



**గుడివాడ,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** అనేక సంఘులు వారి హక్కుల కోసం. వారి డిమాండ్లను పరిష్కరించుకునేందుకు ఏర్పాటు అవుతుంటాయి. సమాజ సేవలో మేము భాగస్వామ్యంగా ఉంటామని ముందుకు వచ్చే సంస్థలు, సంఘాలు చాలా తక్కువగా ఉంటాయి. ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ మాత్రం పట్టణంలో ఓ ప్రత్యేక గుర్తింపును పొందింది. విభిన్నంగా ఈ అసోసియేషన్ గత కొన్ని నెలలుగా సేవా కార్యక్రమాలు చేస్తుంది.. ఈ కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తున్నారు.. ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం (గ్రౌండ్స్) స్టేజ్ మీద వాకర్స్ అసోసియేషన్ వారు ఇంటర్నేషనల్ మరియు కృష్ణా జిల్లాలో (204) సాధించిన అవార్డులను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం. దీవెన ట్రెజరర్ ఎం. కృష్ణ కుమారి, సెక్రటరీ వి. ప్రతిమ శైలజ కార్యవర్గ సభ్యులు మరియు జిల్లా గవర్నర్ సనకా సుబ్బారావు ఆర్‌సి పొన్నూరు రామకృష్ణ ఏ.వి.పి బొగ్గవరపు తిరుపతయ్య 2026 ఎలక్ట్ గవర్నర్ ఎం.సి.హెచ్ నారాయణ రెడ్డి డిప్యూటీ గవర్నర్ కేశవరావు రాక్ రామకృష్ణ అలాగే ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వి.ఎస్ సత్యనారాయణ, లక్ష్మి నారాయణ రెడ్డి –శైలజ లు పాల్గొని తమతమ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం వీరశేఖర్ తాత భాస్కర్ రంగా అండ్ కో నరేంద్ర లాయర్ రాజేంద్ర ప్రసాద్ సిహెచ్ మల్లిక్ డాక్టర్.. మరియు అనేకమంది వాకర్స్ మిత్రులు జయప్రదం చేశారు.

## త్వరలో హనుమాన్ జంక్షన్ లో సెంట్రల్ లైటింగ్ దగ దగలు





**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ విజయవాడ రోడ్ లో సెంట్రల్ లైటింగ్ కోసం గత రెండు సంవత్సరాల క్రితం గత ప్రభుత్వ హయాంలో వేసిన సెంట్రల్ లైటింగ్ కోసం వేసిన స్తంభాలకు కేబుల్ వేసి దీపాలు వెలిగించే కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం శంకుస్థాపన చేశారు. పంచాయతీ నిధులతో చేపట్టిన పనులకు సంబంధించి ముందుగా బాపులపాడు సర్పంచ్ సరిపల్లి కమలాబాయి కొబ్బరికాయ కొట్టారు. అనంతరం తెలుగు దేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ నాయకులు కొబ్బరి కాయలు కొట్టి పనులు ప్రారంభించే కార్యక్రమం నిర్వహించారు.ముందుగా విజయవాడ రోడ్ లో సెంట్రల్ లైటింగ్ వేసేందుకు ఏలక్ట్రికల్ కాంట్రాక్టర్ ప్రవీణ్ పనులు ప్రారంభింపజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం మండల పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, బాపులపాడు ఎం డి ఓ , కంబాల జోగేశ్వరరావు, బాపులపాడు గ్రామ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ దుట్టా శివన్నారాయణ, వార్డ్ సభ్యులతో పాటు ఆంధ్ర ప్రదేశ్ రోడ్ డవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ గరికపాటి శివ శంకర్, కాకులపాడు డి.సి, ఛైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి,టౌన్ పార్టీ అధ్యక్షుడు లయన్ అట్లూరి శ్రీనివాసరావు, గన్నవరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గార్లపాటి రాజేశ్వరరావు, మొవ్వా వేణుగోపాల్ , భారతీయ జనతా పార్టీ నాయకులు తోట మురళీ, వార్డ్ సభ్యులు తాడిశెట్టి శ్రీనివాసరావు, కడవకొల్లు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గోపికా గీతం

### (తిరుప్పావై) ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం

### పాశురాం - 12



కనైత్తిళం కట్రెరుమై కన్రుక్కిరంగి
నినైత్తుములై వళియే నిన్రుపాల్ శోర
ననైత్తిలమ్ శేరాక్కుమ్ నర్ చెల్వన్ తంగాయ్
పనిత్తలై వీళ నిన్ వాశల్ కడైపట్రి
శినత్తినాల్ తెన్నిలజ్ఞక్కోమానైచెట్ర
మనత్తుక్కినియానై ప్పాడవుమ్ నీవాయ్ తిఱవాయ్
ఇనిత్త నెళున్దిరాయ్ ఈదెన్న పేరుఱక్కమ్
అనైత్తిల్లత్తారు మఱిన్దేలో రెమ్బావాయ్."

వివరణ: యాదవుని ఇంటి వైభవం – రామనామ స్మరణ

ఈ పాశురంలో ఆండాళ్ గోదాదేవి, ఒక సంపన్న యాదవుని సోదరిని నిద్ర లేపుతున్నారు. ఆమె సోదరుడు కృష్ణ భక్తిని, గోసంపదను పుష్కలంగా కలిగినవాడు. ఆ ఇంటి ఐశ్వర్యాన్ని, బయట గోపికల ఆర్తిని ఇందులో అద్భుతంగా వర్ణించారు.

**1. క్షీర సమృద్ధి (పాడి సంపద):** "ఓ సిరిసంపదలు కలిగిన గోపాలకుని సోదరీ! మీ ఇంట్లో లేగదూడలు ఉన్నాయని తలచుకోగానే... ఆ ఎనుములు (గేదెలు) మాతృప్రేమతో పొదుగుల నుండి పాలను ధారాపాతంగా కురిపిస్తున్నాయి. ఆ పాల ప్రవాహంతో మీ ఇంటి ముంగిలి అంతా తడిసి బురదగా (క్షీర కర్దమముగా) మారిపోయింది. అంతటి పాడిపంటలు కలిగిన ఇంటి ఆడపడుచువు నీవు."

**2. గోపికల నిరీక్షణ – రామ సంకీర్తన:** "మేము నీ ఇంటి ద్వారం పట్టుకుని నిలబడ్డాము. మా తలలపై మంచు కురుస్తున్నా (పనిత్తలై వీళ) లెక్కచేయడం లేదు. లంకాధిపతి అయిన రావణాసురుని కోపంతో సంహరించిన ఆ శ్రీరామచంద్రుని, మనసుకు అత్యంత ప్రియమైన ఆ దేవాదిదేవుని (మనత్తుక్కినియానై) మేము కీర్తిస్తున్నాము. ఇంత చేస్తున్నా, నీవు నోరు మెదపవు, తలుపు తీయవు."

**3. గాఢ నిద్ర:** "ఇంతమందిమి వచ్చి నీ వాకిట నిలబడి పాడుతుంటే, నీవు ఇంకా లేవకపోవడం ఆశ్చర్యం! ఇదేం నిద్ర? ఎంతటి మొద్దు నిద్ర (పేరుఱక్కమ్)? ఇరుగుపొరుగు వారందరికీ (అనైత్తిల్లత్తారుమ్) మేము వచ్చామని తెలిసింది, నీకు మాత్రం మెలకువ రావడం లేదా? ఇకనైనా లేచి రా!"

సందేశం – ఆధ్యాత్మిక ఐశ్వర్యం

ఈ పాశురం ద్వారా ఆండాళ్ మనకు కొన్ని ముఖ్యమైన విషయాలను బోధిస్తున్నారు:

**నిష్కల్మష ప్రేమ:** పశువులు తమ దూడలను తలచుకోగానే పాలు ఇచ్చినట్లుగా, ఆచార్య పురుషులు తమ శిష్యులపై ప్రేమతో జ్ఞానాన్ని (పాలను) వర్షిస్తారు.

**రామతత్త్వం:** కృష్ణ వ్రతంలో ఉన్నా, ఆండాళ్ "రావణ సంహారి" అయిన రాముని స్తుతించారు. అహంకారాన్ని (రావణుని) చంపితేనే, మనసుకు నచ్చిన దేవుడు (శ్రీరాముడు/కృష్ణుడు) లభిస్తాడు.

**సమష్టి ఆరాధన:** భగవంతుని అనుభవించడానికి ఒంటరిగా కాకుండా, అందరితో కలిసి వెళ్లాలి. ఇతరుల కోసం మనం వేచి చూడటంలోనే గొప్ప సంస్కారం ఉంది.

**పిలుపు:** "ఓ యాదవ గోపికలారా! ఆ రామచంద్రుని పరాక్రమాన్ని, కృష్ణుని లీలలను స్మరిస్తూ, బద్ధకాన్ని వదిలి రండి. మనమందరం కలిసి ఆ పరమాత్మ సేవలో తరించి, జన్మను సార్థకం చేసుకుందాం!"

// ఆండాళ్ తిరువడిగలే శరణం//

**–రచయిత: వై.ఎస్. యాదవ్,**
**ఛైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

## చిన్న పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వాల తోడ్పాటు..

### -రూ.3 లక్షల రుణ సదుపాయం & రాయితీ..... ఎంపిడిఓ జి. శ్రీను



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు చదువుకుని, ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పాటునందిస్తాయని పెనుగంచిప్రోలు ఎంపీడీఓ శ్రీను తెలిపారు. పెనుగంచిప్రోలు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో కళ్ళ జగపతి అధ్యక్షతన ఎంఎస్ఎంఈ అవగాహన సదస్సుశనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎంపీడీఓ జి శ్రీను ప్రసంగిం గారు. చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే యువ పారిశ్రామికవేత్తలకు కేంద్ర ప్రభుత్వం జెడ్ (జీరో ఎఫెక్ట్, జీరో డిఫెక్ట్) సర్టిఫికెట్ ఉచితంగా జారీ చేస్తున్నదని చెప్పారు. అలాగే పారిశ్రామికవేత్తలుగా ముందుకు వచ్చే యువతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూప 3లక్షల వరకూ రుణ సదుపాయంతో పాటు రాయితీ ఇచ్చి ప్రోత్సహిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెడ్ క్వాలిటీ డెవపర్మెంట్ కంపెనీ అవగాహన కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎస్.సాగర్ ఎంఎస్ ఐఈ సిబ్బంది , చిన్నతరహా పరిశ్రమం ప్రతినిధులు మరియు మునిగంటి కామేశ్వరరావు తునికిపాటు శివ స్టేట్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లాల శివాజీ నంచర్ల గోపి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నరసింహ చారి బాడిశ చిన్న మీరయ్య నాగమణి వైకుంఠం చేతి వృత్తులు సంబంధించిన వారందరూ పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరు విద్యార్థుల ఉత్తమ ప్రతిభ...



**గుడ్లవల్లేరు,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ డెమోక్రటిక్ మెగా గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించినారు. ఈ ఆటల పోటీల్లో గుడ్లవల్లేరు ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారని ప్రిన్సిపాల్ ఎ.కుంజుమన్ శనివారం విలేకరులకు తెలిపారు. ఈ ఆటల్లో పోటీ పడి ఎక్కువ స్థానాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి పాఠశాలకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ అందించారని పేర్కొన్నారు. ఈ ఆటల పోటీల్లో శిక్షణ ఇచ్చిన పీఈటీలు పి.భూపాల్‌రెడ్డి, ఎస్.రాధాలను పాఠశాల యాజమాన్యంతో పాటు స్కూల్ డైరెక్టర్ ఎన్. శ్రీనివాస్‌మూర్తి, ప్రిన్సిపాల్ కుంజుమన్, స్పోర్ట్స్ ఇన్‌చార్జ్‌లు నాగార్జున, జి.జ్యోతి, రామారావు, సువర్ణాని, వజ్రధరరావు, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

# గ్రామీణాభివృద్ధికి నూతన ఊపిరి..

● తోటచర్ల గ్రామం లో సి.సి. రోడ్లకు శంకుస్థాపనచేసి, గోకులం షెడ్డు ను ప్రారంభించిన ఎమ్మెల్యే



పెనుగంచిప్రోలు,డిసెంబర్ 27 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు మండల లోని తోటచర్ల గ్రామంలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేసి, గోకులం షెడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో పెనుగంచిప్రోలు మండలం లోని, తోటచర్ల గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామీణ పశుపోషణాభివృద్ధి దిశగా కీలకమైన గోకులం షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లె పండుగ 2.0 కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపడటమే కాకుండా, ఉపాధి అవకాశాలు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం వల్ల రాకపోకలు సులభమవుతాయని, పరిశుభ్రత, భద్రత పెరుగుతాయని తెలిపారు. అలాగే గోకులం షెడ్డుల ద్వారా పశుపోషణకు అనుకూల వాతావరణం ఏర్పడి, రైతులు మరియు పాడి రైతులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, సర్పంచ్ కొనగుంట్ల రాములమ్మ, మాజీ సర్పంచ్ మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేముల సైదేశ్వర రావు, పిఏసిఎస్ అధ్యక్షులు వేముల వెంకటేశ్వరరావు, తెలుగు యువత జిల్లా మాజీ అధ్యక్షులు వెల్ది శ్రీనివాసరావు, ఉమ్మినేని పుల్లారావు,విజయ డైరీ తోట చర్ల సంఘం అధ్యక్షులు ఆర్య నరసింహారావు, విద్యా కమిటీ చైర్మన్ మార్కపుడి నాగబాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాపట్ల బుజ్జిబాబు, గ్రామ తెలుగు యువత అధ్యక్షులు కుంటముక్కల ప్రకాష్, బూత్ కన్వీనర్ పగడం చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు..

# జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కళ్లజోళ్ల పంపిణీ..

● బడుగు, బలహీన వర్గాల పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ పౌండేషన్ ● టిడిపి నేత తొండెపు జనార్ధన్...





పెనుగంచిప్రోలు,డిసెంబర్ 27 (వార్తాప్రభ) : జగ్గయ్యపేట నియోజకవర్గంలో బడుగు, బలహీన వర్గాల పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో తొండపు దశరథ జనార్దన్ జయప్రద ఫౌండేషన్ నిరంతరం సేవలు అందిస్తోంది. జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు మండలం కొల్లికుళ్ల మరియు సుబ్బాయిగూడెం గ్రామాల్లో నిర్వహించిన ఉచిత కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాజకీయ కార్యదర్శి, పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ మరియు జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పేదవారి ఇంటి ముందుకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు తీసుకెళ్లడమే తన లక్ష్యమని తెలిపారు. గత 45 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ, తన స్థాయికి చేరుకోవడానికి కారణమైన ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో జయప్రద ఫౌండేషన్ ను ఏర్పాటు చేశానన్నారు. "సర్వేంద్రియాణాం నయనం ప్రధానం "అనే భావనతో ప్రజలకు మెరుగైన కంటి చూపు అందించాలనే ఉద్దేశంతో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, కంటి లోపాలు, శుక్లాలు, పొరలు ఉన్నవారికి శస్త్రచికిత్సలు చేయించడమే కాకుండా అవసరమైన వారందరికీ ఉచితంగా కళ్లజోళ్లు అందిస్తున్నామని చెప్పారు. అలాగే ప్రజలు ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడకుండా జనరల్ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే తన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. గత నెలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాల్లో కంటి లోపాలు గుర్తించిన వారిలో కొల్లికొళ్ల గ్రామానికి చెందిన 119 మందికి, సుబ్బాయిగూడెం గ్రామానికి చెందిన 195 మందికి మొత్తం 314 మందికి ఉచిత కళ్లజోళ్లను ఈ కార్యక్రమంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు, పెనుగంచిప్రోలు మండల కోఆర్డినేటర్ చింతల సీతారామయ్య, మాజీ ఎంపీపీ వేగనీటి గోపాలకృష్ణమూర్తి, మాజీ సర్పంచులుసంఘ అధ్యక్షులు వెల్ది శ్రీనివాసరావు, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, జిల్లేపల్లి సుధీర్ బాబు, వడ్లమూడి వెంకటేశ్వర ప్రసాద్, ఎంపీటీసీ వెల్ది ప్రభాకర్, కుంటముక్కల ఉమామహేశ్వరరావు, రెక్కల ప్రభు, గాలం లింగయ్యతో పాటు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వివోఏలు మరియు ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు. వీరందరికి తొండపు దశరద జనార్ధన్ ధన్యవాదములు తెలిపారు..


# శ్రీ వాసవీ క్షేత్రంలో అయ్యప్ప స్వాములకు సద్ది ఏర్పాటు చేసిన డా. కొల్లూరి చిన్నా ఫాలోవర్స్



పెడన,డిసెంబర్ 27 (వార్తాప్రభ) : అయ్యప్ప స్వామి వారి మండల పూజలలో భాగంగా స్థానిక శ్రీ వాసవి క్షేత్రములోని శ్రీహరి హర సుత అయ్యన్ అయ్యప్ప స్వామి వారి ఉపాలయమునందు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న) పర్యవేక్షణలో డా. కొల్లూరి చిన్నా ఫాలోవర్స్ హైదరాబాద్ వారు అయ్యప్ప స్వామి వారి పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరి చిన్న మంజులత దంపతులతో పాటు కొల్లూరి అపర్ణ తదితరులచే గోపూజ గణపతి పూజ శ్రీ అయ్యప్ప స్వామి వారికి 26 ద్రవ్యములతో అభిషేకములు పూజా కార్యక్రమాలను శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శ్రీ అయ్యప్ప స్వామి వారి భక్తి పాటలు భజన కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాడిన భక్తి పాటలు పలువురు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి పెడన పట్టణ పరిసర ప్రాంత అయ్యప్ప స్వాములు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ అయ్యప్ప స్వామి వారిని దర్శించుకుని మంత్రపుష్ప తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి చిన్నా ఫాలోవర్స్ హైదరాబాద్ వారు ఏర్పాటు చేసిన సద్ది కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భక్తులు 150 మంది పాల్గొని శ్రీ అయ్యప్ప స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా ఉత్సవములు కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ సభ్యులు కొల్లూరి నాగభూషణం కొల్లూరి పెదబాబు కొల్లూరి భాస్కర్ ఉదయగిరి గోపాల్ పెడన పట్టణ శ్రీ వాసవి మహిళా మండల అధ్యక్షురాలు మామిడి సావిత్రి ప్రధాన కార్యదర్శి కొల్లూరి పద్మ సభ్యులు కొల్లూరి సబిత కొల్లూరి లక్ష్మి నాగు బండి శశికళ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన కార్యవర్గ సభ్యురాలు మామిడి రేణుక జల్లూరి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ఆర్త జనుల సేవతో మండలి కృష్ణారావుకు సమున్నత ఖ్యాతి..

–ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్.



అవనిగడ్డ,డిసెంబర్ 27 (వార్తాప్రభ) : దివిసీమ ఉప్పెనలో కుటుంబ సభ్యులను కోల్పోయి కన్నీరుమున్నీరు అవుతున్న ఆర్త జనులను నేనున్నానంటూ అక్కున చేర్చుకుని ఆదుకున్న కృష్ణారావుకు సమున్నత ఖ్యాతి లభించిందని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి దివిసీమ గాంధీ మండలి వెంకటక ృష్ణారావు శతజయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం అవనిగడ్డ వంతెన సెంటర్లోని కృష్ణారావు విగ్రహానికి ఐవీఎం ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ చల్లపల్లి మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, మోపిదేవి మండల టీడీపీ నాయకులు కొల్లి మురళీ, మోపిదేవి నీటి సంఘం అధ్యక్షులు వేములపల్లి పిచ్చేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కృష్ణారావు సేవలు స్మరించుకుంటూ కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ వేములపల్లి సురేష్ మాట్లాడుతూ అభాగ్యుల సేవలోనే నిజమైన దైవసేవ దాగి ఉందని ఏసుక్రీస్తు బోధనల ప్రకారం దివిసీమ ఉప్పెన బాధితులైన వేలాది మంది అభాగ్యులకు అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో అనేక రోజుల పాటు ఆకలి తీర్చి, వారి గ్రామాలను పునర్నిర్మించి ఉప్పెన బాధితులకు కొత్త జీవితాన్ని అందించిన మహనీయుడు మండలి వెంకట కృష్ణారావు అన్నారు. సమాజానికి సేవ చేయటం ద్వారానే సుస్థిర ఖ్యాతి లభిస్తుంది అనేందుకు కృష్ణారావు ప్రత్యక్ష ఉదాహరణ అన్నారు. పేదలకు వస్త్రదానం. ఈ సందర్భంగా ఐవీఎం ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ రూ.ఇరవై వేలు వ్యయంతో 45మంది నిరుపేద ఎస్టీలకు నూతన వస్త్రాలను నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ చేతులమీదుగా అందచేశారు. ఈ సందర్భంగా వేములపల్లి సురేష్ ను మండలి వెంకట్రామ్ ఘనంగా సత్కరించారు. అనంతరం ఐవీఎం నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కాలువల ఆక్రమణలపై కఠిన చర్యలు - అక్రమ కట్టడాలు తొలగింపు

–ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ



కాకినాడ,డిసెంబర్ 27 (వార్తాప్రభ) : కాకినాడ నగరంలో కాలువలను ఆక్రమించి అక్రమంగా వ్యాపార సముదాయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని నగరపాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ స్పష్టం చేశారు. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించే ఎటువంటి అక్రమాలపైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నగరంలోని మెయిన్ రోడ్డులో సంతచెరువు వరకు ఉన్న ప్రాంతంలో కాలువలను ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించారు. వ్యాపారస్తులు కాలువలపై అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో పూడికతీత,శుభ్రత పనులకు అడ్డంకులు ఏర్పడి మురికి నీరు రోడ్లపైకి చేరడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నట్లు అధికారులు గుర్తించారు. కాలువలు పూర్తిగా బ్లాక్ అయి దుర్వాసన వ్యాపించడంతో అక్కడ నిలబడలేని పరిస్థితి నెలకొనడంతో పాటు ప్రజల నుంచి పలు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని తక్షణమే కాలువలపై ఉన్న అక్రమ ఆక్రమణలను తొలగించేందుకు ఇంచార్జి కమిషనర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అక్రమ కట్టడాల తొలగింపు కార్యక్రమాన్ని ఇంచార్జి కమిషనర్ స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం, భద్రతకు భంగం కలిగించే చర్యలను ఏమాత్రం సహించబోమని అన్నారు. కాలువలతో పాటు వాటి పరిసర ప్రాంతాల్లోనూ అక్రమంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అవన్నీ తొలగించి నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యాపారస్తులు నగరాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాస్, ఏసీపీ శ్రీధర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్,శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి..



మోపిదేవి/అవనిగడ్డ,డిసెంబర్ 27 (వార్తాప్రభ) : ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు ప్రాణ రక్షణకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అవనిగడ్డ డిఎస్పి తాళ్లూరి విద్య శ్రీ అన్నారు. కాసానగరం వద్ద జాతీయ రహదారిపై శనివారం ద్విచక్ర వాహనదారులకు చల్లపల్లి సిఐ కె ఈశ్వరరావు ఆధ్వర్యంలో హెల్మెట్ ధారణ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వారిని ఆపి, వారికి డి.ఎస్.పి విద్యశ్రీ హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకపోవడంతో వారికి జరిమానా విధించకుండా, వారి చేత హెల్మెట్లు కొనుగోలు చేయించారు. ఇటీవల జరిగిన పలు రోడ్డు ప్రమాదాలలో హెల్మెట్ లేకపోవడం వలన తలకు గాయాలై పలువురు మ ృతి చెందినట్లు తెలిపారు. వాహనదారులకు జరిమానాలు విధించడంతమ ఉద్దేశం కాదనీ, ప్రజల ప్రాణ రక్షణ మా భాధ్యత అని తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలోని చల్లపల్లి పోలీస్ సర్కిల్ పరిధిలో హెల్మెట్ వాడకం పెంచడానికి నూతన విధానాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. హెల్మెట్ లేనివారికి జరిమానా విధించడం జరుగుతుందనీ, లేని పక్షంలో దగ్గరలోని షాపులో హెల్మెట్ కొనుగోలు చేసి ధరిస్తే, జరిమానా విధించకుండా వదిలేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి స్టేషన్ కు చెందిన పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఇదే విధంగా పులిగడ్డ వద్ద అవనిగడ్డ సిఐ యువకుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది స్పెషల్ డ్రైవ్ లో పాల్గొని హెల్మెట్ లేని వాహనం చోదకులకు అవగాహన కల్పించారు.

# మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు అంధకారమే

● నార్త్ సబ్ డివిజన్ డీఎస్పి సిహెచ్ మురళీకృష్ణ ● గండాలయ పేటలో కార్డెన్ సెర్చ్

● సరియైన ధ్రువపత్రాలు లేని పలు ద్విచక్ర వాహనాలు స్వాధీనం





మంగళగిరి,డిసెంబర్ 27 (వార్తాప్రభ) : మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు అంధకారం అవుతాయని నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ అన్నారు. గుంటూరు రేంజి ఐజిపి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు నార్త్ సబ్ డివిజన్ పరిధిలో అవగాహన సదస్సులు ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా శనివారం ఉదయం నగరంలోని గండాలయ పేటలో కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు తెలిపారు. గుంటూరు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి రవాణా విక్రయాలు, వినియోగంపై తమకు గానీ, 1972 కు సమాచారాన్ని అందిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రగ్స్ పై ప్రజల్లో చైతన్యం కలిగించడం, నేరాలను అరికట్టడం లక్ష్యంగా రాబోయే రోజుల్లో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో సంకల్పం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ రూరల్ సీఐలు వీరాస్వామి, బ్రహ్మం తో పాటు పలువురు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని పలు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# కొలుసు పెద్ద రెడ్డయ్య చారిటబుల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో పౌష్టికాహారం



నూజివీడు,డిసెంబర్ 27 (వార్తాప్రభ) : రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి "నారా లోకేష్ విద్యామృతం" పేరుతో తమ స్వంత నిధులతో నియోజక వర్గంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 10 వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు 100 రోజుల పాటు సాయంత్రం పౌష్టికరమైన అల్పాహారాన్ని అందించడం చాలా గొప్ప విషయమని చనుబండ సొసైటీ ఛైర్మన్ మోరంపూడి శ్రీనివాస రావు కొనియాడారు. శనివారం సాయంత్రం చాట్రాయి మండలం, చనుబండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "కొలుసు పెద్ద రెడ్డయ్య చారిటబుల్ ట్రస్ట్"ద్వారా మంత్రి కొలుసు పార్థ సారథి పంపించిన అల్పాహారాన్ని ప్రధానోపాధ్యాయుడు రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో 10 వ తరగతి స్టూడెంట్స్ కు కూటమి నాయకుల ద్వారా టమాటా బాత్ అందించడం జరిగింది. ఈ సందరరేగా హెచ్ ఎం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మోరంపూడి మాట్లాడుతూ మంత్రి పార్థ సారథి చేపట్టిన ఈ "నారాలోకేష్ విద్యామ ృతం" ద్వారా సోమవారం బిస్కట్ ప్యాకెట్లు, మంగళ వారం అరటి పండ్లు, బుధవారం శనగలు, గురువారం గోధుమ రవ్వ ఉప్మా, శుక్రవారం వేరు శనగ గుళ్ల లేదా స్వీట్స్, శనివారం టమాటా బాత్, ఆదివారం ఎగ్ ఫ్రైడ్ రైస్ అందిస్తున్నారు. దీని వల్ల స్టూడెంట్స్ అలసిపోకుండా చక్కగా చదువుకొని మంచి మార్కులు సంపాదించుకుంటారని మోరంపూడి అన్నారు. ఈ సందరరేగా నక్కా రాము వచ్చే బోర్డు పరీక్షల్లో స్కూల్ ఫస్ట్ వచ్చిన స్టూడెంట్ కి రూ:5000/లు, సెకెండ్ వచ్చిన స్టూడెంట్ కు రూ:4000/లు, థర్డ్ వచ్చిన స్టూడెంట్ కు రూ:3000/లు నగదు బహుమతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ ఛైర్మన్ బన్నే వీరయ్య, చీదిరాల మారేశ్వర రావు, బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు నెక్కళపు వెంకటేశ్వర రావు, బుర్రి శ్రీకర్, విస్సంపల్లి రాజా, దార్ల సురేష్ కుమార్, గోపయ్య, రమేష్, మారాజు వెంకటేశ్వర రావు, బుజ్జోడు, ప్రశాంత్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పూష్ కార్డులు, డస్ట్‌బిన్‌ల పంపిణీ...




గుడ్లవల్లేరు,డిసెంబర్ 27 (వార్తాప్రభ) : స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుండి గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయానికి డస్ట్‌బిన్‌లు, పుష్ కార్డులు దిగుమతయ్యాయి. శనివారం వాటిని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ చేతుల మీదుగా మండలంలోని అంగలూరు, చంద్రాల, డోకిపర్రు, గుడ్లవల్లేరు, కౌతవరం, శేరీ కల్వపూడి, వడ్లమన్నాడు, వెణుతురుమిల్లి, విన్నకోట, కూచికాయలపూడికి ఒక్కో పంచాయతీకి ఒక పుష్ కార్ట్, నాలుగు డస్ట్ బిన్లు చొప్పున పంపిణీ చేశారు. సీనియర్ అసిస్టెంట్ పోలవరపు బలరాం, డెప్యూటీ ఎంపీడీఓ వి.ఎలీషారావు, గ్రామ కార్యదర్శులు ఏజేఎల్ నరసింహారావు, పామర్తి దుర్గా నాగమల్లేశ్వరరావు, రఘు, రాజేంద్ర, భాగ్యరాజు, బలగం వెంకట రమణ, శ్యామ్ సుందర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188